ఆరు పేజీలు అ. జి. 0—1—6

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

హైద్రాబాద్ 20-3-55 ఆదివారం

స్థాపితము 1925 రిజిస్టర్డు H నెం. 45 | సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఎ. | సంపుటము 8 సంచిక 64

ఉబ్బసనివారిణి
(దగ్గు, దమ్ములకు)
ఇదియొక మహానుభావుని అనుగ్రహ ఫలమున నాకువచ్చిన ఉబ్బసవ్యాధి కొన్ని నెలలు ఉబ్బసముచే పీడింపబడిన వారిని సంపూర్ణారోగ్యమును పొందునట్లు చేసిన దివ్య ఓషధి (మూలిక) ఎట్టి ఉబ్బసమునైనను రాబోవునవరకు యే వయస్సున వచ్చినను నివారణ చేయును.
దొరుకు స్థలము: గొల్లపూడి వి. అప్పయ్య, 4.4.235 థాకూర్ బిల్డింగ్స్ సుల్తాన్‌బజారు, హైదరాబాద్ (ద)
ఇట్లు విన్నవించు: వి. ఆంజనేయులు, ఒంగోలు, గుంటూరుజిల్లా.

తల్లులందఱుతెలిసికొనవలసినది
ఇన్‌ఫెన్‌టోస్
పసిబిడ్డలను సంతోషముగానుంచును.
MISRA
HYDERABAD CHEMICAL & PHARMACEUTICAL WORKS LTD. HYDERABAD (DECCAN)

ప్రతాపరెడ్డిగారి గ్రంథాల ప్రచురణ

ఆంధ్రసారస్వత పరిషత్తు సంకల్పం; ప్రభుత్వ సహాయానికై అభ్యర్థన

హైద్రాబాద్, మార్చి 19

స్వర్గీయ సురవరం ప్రతాపరెడ్డిగారి ముద్రితా ముద్రిత గ్రంథాలన్నింటిని నాలుగైదు సంపుటాల రూపంలో ప్రతాపరెడ్డి గ్రంథావళిగా ఆంధ్రసారస్వత పరిషత్తు ప్రచురించ తలపెట్టిందని యింతకు పరిషత్తుకృషికి దోహదంగా ప్రభుత్వార్థిక సహాయంకూడా అవసరమనీ యీ వేళ ఆంధ్రసారస్వత పరిషదధ్యక్షులు శ్రీ ఎన్. నరోత్తమరెడ్డిగారు తెలిపారు. నేడు ఆంధ్రసారస్వత పరిషత్తు కార్యాలయంలో శ్రీ మహమూదనరావుగారిచే ఏర్పాటుచేయబడిన కీ. శే. ప్రతాపరెడ్డిగారి జీవ ప్రమాణ తైలవర్ణచిత్రం ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారిచే ఆవిష్కరింపబడింది. సభకు రి వి న్యూ మంత్రి శ్రీకొండా వెంకట రంగారెడ్డి గారు అధ్యక్షత వహించారు.

ప్రతాపరెడ్డిగారి రచన 'ఆంధ్రుల జాంఘిక చరిత్రకు' కేంద్ర ప్రభుత్వ బహుమతి లభించినందుకు సంతోషం, యీ సంతసాన్ని పంచుకోగలందులకు ప్రతాపరెడ్డిగారు జీవించిలేరే అనుచిసాదం - యీ రెండూ కూడుకున్న వాతావరణంలో నేడు జరిగిన సభలో ఆంధ్రసారస్వతమూర్తి [illegible] ప్రతాపరెడ్డి గారి సద్వాఙ్మయాలను గురించి వారి సద్వాఙ్మయ పాండిత్య విద్యావిశారదకృషిని వెనవెంటనే ఆవేశపూరితమైన వారిభావవిపులతనురించి, తెలంగాణమున ధీరమగా నిల్చి రాజకీయ సాహిత్యరంగములలో మార్గదర్శకమైన 'గోలకొండ పత్రిక' నిర్వహణలో వారుచూపిన దక్షతలను గురించి విపులంగా ఉపన్యసించారు.

దేశార్థిక వ్యవస్థలో చేనేత పరిశ్రమ స్థానం

చేనేతవారోత్సవాలు విజయవంతం కావాలని ఆశిస్తూ ముఖ్యమంత్రి సందేశం

హైద్రాబాదు, మార్చి 19

అభివృద్ధి చెందుతున్న భారతదేశ ఆర్థికవ్యవస్థలో చేనేత పరిశ్రమకు ప్రత్యేక స్థానాన్ని ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు చేనేతవార సందర్భంలో ఇచ్చిన సందేశంలో వివరించారు

మార్చి 20 నుండి 26 వరకు జరుగనున్న చేనేత వారోత్సవం విజయవంతమవాలని డాక్టర్ రామకృష్ణారావుగారు ఆకాంక్షిస్తూ ఈ విధంగా సందేశమిచ్చారు.

"వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ ముఖ్యమైన గ్రామీణ పరిశ్రమ. గ్రామీణ ప్రజలలో చాలవరికి ఇది పనిని కల్పిస్తున్నది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ శీఘ్రగతిన అభివృద్ధి పరచబడుచున్నది. శతాబ్దాలనుండి చేనేతను వృత్తిగా స్వీకరించి బ్రతుకుతున్న కళాకారులు ఎందరోకలరు. నిరుద్యోగ పరిస్థితుల్లో వీరు తమ ప్రధానమైన ఈవృత్తి వదిలి ఇతర వృత్తులను స్వీకరించని లేరు. చేనేత పరిశ్రమల ప్రజల వస్త్ర అవసరముల చాలా వరకు తీర్చగలుగుచున్నది. విదేశాలకుగూడా కొంత భాగము చేనేత వస్త్రాన్ని ఎగుమతి చేయగలుగు చున్నాము. చేనేత వస్త్రములకు భారతదేశం ప్రసిద్ధికన్నది. దేశ దేశాలలో తన చేనేత వస్త్రాలు పేరు ప్రఖ్యాతుల ఆర్జించుకొన్నవి."

"చేనేత వస్త్రపరిశ్రమ ఆధునిక శాస్త్రీయ పరిశోధనలవల్ల అభివృద్ధి పొంది క్రొత్తరీతులను తొక్కవలసి ఉన్నది. వినియోగం, ఉత్పత్తి, హెచ్చుదనంతోపాటు ఉత్పత్తి వ్యయంగూడా తగ్గవలెను. నేడు ఈ పరిశ్రమకు ఆర్థిక సహాయం అధునికీకరణకై అధికంగా అవసరమై ఉన్నది. చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు సానుభూతి తెలుపడంకాక చేతనైన సహాయాన్ని చేయవలెను. అఖిల భారత చేనేతబోర్డు ఈ ఉద్యమాన్ని సక్రమంగా అభివృద్ధి పరచుటకుతోడ్పడుచున్నది. చేనేత వారోత్సవాలు దేశ వ్యాప్తంగా జరుపబడుచున్నవి. రేపటినుండి జరుగనున్న చేనేత వారమును ప్రజలు విజయవంతం చేయవలసి ఉన్నది. నేను ఈవారం విజయవంతం కావాలని కాంక్షిస్తున్నాను.'

కొండాలక్ష్మణ్ ప్రకటన

హైద్రాబాద్ కేంద్రచేనేత సహకారసంఘ అధ్యక్షులు కొండాలక్ష్మణ్ ఎం-ఎల్-ఏ ఈ దిగువ పత్రికా ప్రకటనను చేస్తున్నారు.

ఉత్పత్తి మరియు అమ్ముకొన్ని సహకార పద్ధతిలో నిర్వహిస్తూ హైదరాబాద్ రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధిచెందుచున్నది.

1952-53 మరియు 53-54 లో చేనేత పరిశ్రమ మరియు పారిశ్రామికులు పెక్కు ఇబ్బందుల అనుభవించవలసి వచ్చినది. 1952 వరకు చేనేత సహకార సంస్థలు మూసుకు నరకరాచేస్తుండేవి. నూలు డికంట్రోల్ తరువాత పరిస్థితులు మారిపోయినవి. ఇప్పుడు ఈసంస్థ చేనేత వస్త్రాలయొక్క ఉత్పత్తి మరియుమార్కెటింగ్ సౌకర్యాలను కలిగించగలవు.

దు చేనేత నేవస్త్రాల ఉత్పత్తి కన్నా వీటి అమ్ముకపు సమస్యప్రధానమైనది. చేనేత వస్త్రాలు ఎక్కువగా అమ్ముబడినచో ఈ పరిస్థితి అభివృద్ధి చెందగలదు. ప్రజలు చేనేత వస్త్రాన్ని కొని పరిశ్రమకు అధిక ప్రోత్సాహాన్ని ఇవ్వవలెను. ప్రజలు ఎక్కువ చేనేత వస్త్రాలు కొనినచో చేనేత వారములు విజయవంతం కాగలవు.

హైద్రాబాదు ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమలశాఖవారు చేనేత వారోత్సవాల సందర్భంగా రాష్ట్రంలో చేనేత పరిశ్రమ వివరాలను తెలియజేస్తూ ఒక బ్రోచర్ ప్రకటించారు. రాష్ట్రంలో చేనేతకార్మికులు స్థితిగతులను, పరిశ్రమప్రగతిని వివరిస్తూ దీనికి ముంద్రి నాయకరావు విద్యాలంకార్ ముందుమాట రాశారు.

కాంగ్రెస్-ప్రజాపార్టీ విలీనం వాయిదా

అణుయుద్ధ ప్రయత్నాలుఆపండి

ప్రపంచ రాజ్యాలకు 100మంది ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 19

అణుఅస్త్రాలను ఉపయోగించి యుద్ధానికి తలపడే ప్రయత్నాలను మానివేయవలసిందిగా ప్రపంచరాజ్యాలన్నింటికి విజ్ఞప్తిచేస్తూ నేడు భారత పార్లమెంటు సభ్యులు 100 మంది ఇలా ప్రకటించారు.

"అణ్వస్త్రాలతో యుద్ధానికి తలపడ దలిచే విదేశంగాని యీనాడు తన దేశ ప్రజల దృష్టిలోనే కాక అఖిల ప్రపంచ ప్రజల దృష్టిలోకూడా చాలా నీచంకాగలదుఅని భారతపార్లమెంటు సభ్యులమైన మేము విశ్వసించాము."

తూర్పు, పశ్చిమ బెంగాల్‌ల మధ్య క్రొత్త రైలు మార్గం

ఉభయప్రభుత్వాలఆలోచనలు

క్వెట్టా, మార్చి 19

తూర్పుపాకిస్తాన్, పశ్చిమబెంగాల్ లమధ్య క్రొత్తగా మరోరైల్వే లైనును ఏర్పాటు చేయడానికి ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాలు ఆలోచిస్తున్నట్లు పాకిస్తానాయుంత్రి డా॥ ఖాన్ సాహెబ్ అన్నాడు. త్వరలోనే యీవిషయమై ఉభయప్రభుత్వాల మధ్య ఒడంబడిక జరుగగలదట.

ఇండియా, పాకిస్తాన్ రైల్వేలు సహకారయుతంగా నిర్వహింపబడుతున్నాయని కూడా ఖాన్‌సాహెబ్ తెలిపారు.

ప్రప్రథమ కుటుంబ సంక్షేమ కేంద్ర ప్రారంభోత్సవం

కుటుంబ పథక ప్రాధాన్యంపై ముఖ్యమంత్రి ప్రసంగం

హైద్రాబాద్, మార్చి 19

హయిదరాబాదు రాష్ట్రంలో మొట్టమొదటి కుటుంబ సంక్షేమ కేంద్రానికి యీసాయంత్రం ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు ప్రారంభోత్సవం జరిపారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తాధ్వర్యాన నిర్వహింపబడే యీ కేంద్రంలో వివాహితులకు అవివాహితులకు- పురుషులైనానరే స్త్రీలయినానరే వారివారి కుటుంబసౌఖ్యంకొరకు వ్యక్తిగతనను స్థలపై సలహాలిక్వబడగలవు-

ఈకుటుంబ సంక్షేమ కేంద్రానికై కేంద్రం 10 వేలు విరాళమిచ్చింది. మొదటియేడాది పూర్తిఖర్చు రెండోయేడు సగంఖర్చు కేంద్రంభరిస్తుంది. ఆపైన యీ కేంద్రం రాష్ట్రప్రజారోగ్య శాఖ ఆధీనంలో నిర్వహింప బడుతుంది.

ముఖ్యమంత్రి రామకృష్ణారావు గారు కుటుంబ సంక్షేమ కేంద్రాన్ని జరుగగల సత్ఫలితాలను వివరిస్తూ కుటుంబపథకం జాతీయ పథకంతో పాటు ప్రధానమైనదనీ పేర్కొంటూ తెరుగుతున్న జనాభాదృష్ట్యా యీ కేంద్రం కృషిఅత్యవసరం కాగలదని అన్నారు. పాశ్చాత్య రాజ్యాల్లో కుటుంబ భగ్నతకు అన్నివిధానాలు తోడ్పడుతుంటే ఇంకా కుటుంబమొక పవిత్రవ్యవస్థగా తలపోస్తున్న పౌర్వాత్యదేశాల్లో ఇటువంటి కుటుంబసంక్షేమకేంద్రాలు అవసరమవడం తేలికనీ స్థిరమైనజాతి ఏర్పడడానికి కుటుంబసంక్షేమ దృష్టి అత్యావసరమనీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

కేంద్రం ఉద్యోగులు సున్నితమయిన తమకార్యతత్పరతలను నిజాయితీ, సానుభూతులతో నిర్వహించాలని వైద్యశాఖామంత్రి మెహదీ నవాజ్ జంగ్, వైద్యశాఖ డైరెక్టరు డా॥ఖత్రి తమప్రసంగాల్లో తెలిపారు.

విజయవాడచర్చలతీర్పు

విజయవాడ, మార్చి 19

ప్రజాపార్టీశాసనసభ్యులు, మరికొందరు ప్రత్యేకాహూతులు నేడిక్కడ సమావేశమై కాంగ్రెస్-ప్రజాపార్టీ సంలీన సమస్యను ఇంతకన్న అనుకూలమైన వాతావరణంలో మరోసారి చర్చించేందుకు వాయిదా వేశారు.

ఈసమావేశానికి 98 మంది హాజరయ్యారు. వీరు కాంగ్రెస్‌లో ప్రజాపార్టీ సంలీనానికై శ్రీ ధేబర్ కావించిన ఆహ్వానాన్నిగూర్చి చర్చించారు

కాంగ్రెస్ అధ్యక్షుని ఆహ్వానానికి గాను కృతజ్ఞతలు తెలుపుతూ ప్రస్తుతం లీనీకరణకు సరైన వాతావరణం లేదు. కావున మరో అనుకూలసమయంలో యీసమస్య చర్చించాలని తీర్మానించబడింది. ఇటీవలి ఎన్నికల్లో అఖండవిజయాన్ని చూరగొన్న ఐక్య కాంగ్రెస్ ఏర్పాటునకు అనుకూలమైన సూచనలను చేసినందుకు ప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారిని అభినందిస్తూ కూడా తీర్మానించబడింది. ఐక్యకాంగ్రెస్‌ను గెలిపించిన ఓటర్లకు యీ సమావేశంవారు అభినందించారు.

తర్వాత విలేఖరు [illegible] శ్రీ విశ్వనాథం, [illegible] ఢిల్లీకి వెళ్ళకపోవడం ఐక్యకాంగ్రెస్‌ను పటిష్టంచేసేందుకు హైకమాండుతో చర్చించానన్నారు- విలేఖరులు మరో ప్రశ్నకు జవాబిస్తూ ఆయన ఢిల్లీలో ఎ-పి-సి-సి- అధ్యక్షతను గూర్చిగాని ఆంధ్ర మంత్రివర్గంలో ఉండవలసిన వారిని గురించిగాని తనకు తెలిసినంత వరకు చర్చలు జరుగలేదన్నారు.

(యు-పి-ఐ)

రాష్ట్రకాంగ్రెస్ వ్యవహారాలు

హైకమాండుతో రాష్ట్ర పి-సి-సి- అధ్యక్షుడు కార్యదర్శుల చర్చలు

హైద్రాబాదు, మార్చి 19

ఢిల్లీలోజరిగిన పి. సి. సి. కార్యకర్తల సమావేశానికి హాజరై రాష్ట్ర పి. సి. సి. కార్యదర్శి బాబాసాహెబ్ సావనీకర్ నేడు హైదరాబాదుకు తిరిగివచ్చారు. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ కె. వి. నర్సింగరావుగారు [illegible] వారం రాగలరు.

శ్రీ నర్సింగరావుగారు ప్రధాన [illegible] వారు, [illegible] ప్రస్తుత [illegible] తెలిపారు. శ్రీ బాబాసాహెబ్ కూడా ప్రధానకార్యదర్శి శ్రీ మాధవన్‌నాయరును కలిసి సంస్థాగత విషయాలు చర్చించారు. (ఎ.ఎన్ ఎన్)

కచ్చితమైన జవాబుకై దాగ్ లేఖ

అమెరికావైమానికుల సమస్య

ఐక్యరాజ్యసమితి, మార్చి 19

ఐక్యరాజ్యసమితికార్యదర్శి ధాగ్ హామర్ షెల్డు కాను కెకింగ్‌తో అమెరికా వైమానికుల సమస్యపై జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలవల్ల ఫలితం లేదని గ్రహించి ఇటీవల, చౌ-ఎన్‌లైకి ప్రత్యేకంగా ఒకమెసేజ్ పంపుతూ యీ విషయంలో అసలు ఏదైనా చేయదలచారా లేదా కచ్చితంగా చెప్పవలసిందని గట్టిగాకోరినట్లు నేడిక్కడ ప్రకటింపబడింది.

(యు. పి. ఐ)

సులభంగా, శీఘ్రంగా చౌకగా న్యాయలబ్ధి

పంజాబ్ హైకోర్టు భవన ప్రారంభోత్సవ సమయంలో నెహ్రూ ఉద్ఘాటన

చండీఘర్, మార్చి 19

న్యాయాన్ని ప్రజలు అతితక్కువ వ్యయంతో, శీఘ్రంగా సులభమార్గాన పొందేఅవకాశం ఉండాలని భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పంజాబ్ హయికోర్టు నూతనభవనానికి ప్రారంభోత్సవంచేస్తూ పేర్కొన్నారు. తూర్పు పంజాబ్ హైకోర్టుకై క్రొత్తగా కట్టబడిన భవనానికి మంత్రులు శాసన సభానభ్యులు, న్యాయవాదులు జడ్జీల సమక్షంలో ప్రారంభోత్సవం జరిగినది.

శ్రీ నెహ్రూ తమ ప్రారంభోత్సవంలో ఇలాతెలిపారు.

"న్యాయం అనేది శీఘ్రంగా లభించవలెను. న్యాయాన్ని లభించేయటంలో ఆలస్యంజరుగరాదు. న్యాయాన్ని ఆలస్యంగా ఇవ్వడంకన్నా తప్పుగా తీర్పుచెప్పడం మంచిదేమో. చిక్కులతో కూడుకొన్న క్లిష్టమైన వద్ధకులు నేరవిచారణలో తీర్పు ఇవ్వడంలో ఉండాలి. వద్ధకులు సులభమైనవిగా ఉండవలెను. చవుకగా శీఘ్రంగా సులభంగా న్యాయాన్ని లభించేయడమే మనఆశయం. మనం న్యాయాన్ని సులభంగా లభ్యమయ్యేలా చేయాలి. ఎక్కువగా జాగరితమైన ఇతరరాష్ట్రాలకన్నా పురోగామిగాఉన్న పంజాబ్ రాష్ట్రం ఈరంగంలోనూడా అభివృద్ధి పొందగలదని ఆశిస్తున్నాను. పంజాబ్ పెప్సూ ఢిల్లీ హిమాచల్ ప్రదేశ్‌లకు సరుష్టి హైకోర్టు ఉండాలని పెరిగే వివాదాలు కేసుల విచారణకుగాను ఎక్కువమంది జడ్జీలు ఉండాలన్న అడ్వకేట్ జనరల్ సూచనను అధికారులు పరిశీలింపగలరు.

వివాదాలు కేసులు పెరుగుతుంటే బాలిపరిష్కారానికిజడ్జీలను కోర్టులను పెంచుతూపోవడంకన్నా స్వాపరిష్కారానికిసంప్రదాయవిధానం కావలెను. అనలుకు కేసులు వివాదాల సంఖ్యఎందుకు హెచ్చుతున్నదో ఆలోచించాలి. కేసులు వివాదాలు బయలుదేరిన తర్వాత వాటిని తీర్పుచెప్పకపోవడం కన్నా ఇవిఉత్పన్నంకాకుండా నిరోధకచర్యలను తీసుకొనవలెను. మనిషి ఒకవేరాన్ని చేయకుండా సత్ప్రవర్తనకలవాడై శీలసంపదలు చేయవలెను న్యాయవిషయకంగా సాంఘికంగా సమాజం ఆరోగ్యవంతంగా ఉండవలెను. ఇందుకు కేసులసంఖ్య తక్కువగా వుండుటయే నిదర్శనం ఈదృక్కోణంతో మనం సంఘాభివృద్ధిని పరిశీలించాలి."

ప్రధాని నెహ్రూ హైకోర్టుబిల్డింగు నిర్మాణాన్ని గూర్చి ప్రస్తావించారు. చండీఘర్ రాజధాని నిర్మాణం, భాఖ్రానంగల్ ప్రాజెక్టు సామాన్యమైన విషయాలు కావని వీటినిర్మాణంవల్ల పంజాబ్ ప్రజలు తమసామర్థ్యాన్ని సాహసాలను ప్రదర్శించారని అభినందించారు. ఒకరాజధాని నిర్మాణం కొన్నిరోజులలో జరుగదని కొన్ని దశాబ్దాలు పట్టగలదని అన్నారు.

(యు-పి-ఐ)

సావకాశముగ పరిశ్రమకు చేయూతనిచ్చే తలంపు

ఆయిల్ మిల్లులు, ఎక్స్‌పెల్లర్లపై పన్ను వేయాలని కేంద్రానికి రాష్ట్రప్రభుత్వ సలహా

హైద్రాబాద్, మార్చి 19

చేనేత పరిశ్రమవలె నూనె గానుగల పరిశ్రమనుకూడా ప్రోత్సహించే నిమిత్తం ఆయిల్ మిల్లులు, ఎక్స్‌పెల్లర్ల మీద సెస్సు విధించవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని యీ వేళ ఆర్థిక వాణిజ్య పరిశ్రమలశాఖామంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ తనశాఖ బడ్జెట్ గ్రాంట్లపై చర్చకు సమాధానమిస్తూ తెలిపారు

దాదాపు 41 క్రోతీర్మానాలపోటమీద తర్వాత రు. 49525,810 ల డిమాండ్లు ఆమోదింపబడ్డాయి.

పన్నులఎగవేత, ఉద్యోగుల్లో అవినీతి అక్రమ ప్రవర్తనలను అరికట్టేందుకు ప్రభుత్వం అమ్ముకంపన్ను విచారణా బ్యూరోను ఏర్పాటు చేయదలుస్తున్నట్లు అమ్ముకంపన్ను వసూలు విషయమై ప్రభుత్వానికొక సలహాసంఘంకూడా ఏర్పరచబోతున్నట్లుకూడా నేడు శ్రీ విద్యాలంకార్ అన్నారు. పన్నుల విచారణాసంఘం సిఫార్సులపై విధించబడిన ఆహారధాన్యాల అమ్ముకంపన్నులు తొలగించడానికి నిరాకరిస్తూ ఆయన సాధ్యమైనంతవరకు ఏకముఖ అమ్ముకంపన్నును ఏర్పరచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నవన్నారు. కస్టమ్స్ శాఖలో రిటైరుఅయినవారిని అమ్ముకంపన్ను శాఖలో చేర్చుకొనే ప్రయత్నాలు అన్నివిధాలా సాగుతున్నవనీ ఆయన తెలిపారు.

ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని వివరిస్తూ శ్రీ విద్యాలంకార్ ప్రయివేటు యజమానులను తొలగించబోమని ప్రధాన బేసిక్ కొనుగోలువస్తువుల పరిశ్రమలన్నీ ప్రభుత్వాధీనంలో ఉండాలనీ చిన్న పరిశ్రమలకు, కుటీర పరిశ్రమలకు చేతనైనంత సహాయాన్ని ప్రభుత్వం చేయగలదనీ చేనేత పరిశ్రమవలె నూనెగానుగల పరిశ్రమకు కూడా ప్రభుత్వం చేయూతనీయ తలపెట్టిందనీ అన్నారు.

హైద్రాబాద్ బిజినెస్ ప్రొడక్ట్సు ఫ్యాక్టరీని తిరిగి తెరువవలసిందిగా యజమాని బాబూభాగ్ కు ప్రభుత్వంనోటీసిచ్చిందనీ యీ ఏడాదిలోగా ఎలాగైనా అది పనిచేసేట్లు ప్రభుత్వంచూస్తుందనీ లేకుంటే ప్రభుత్వమే దాన్ని నిర్వహిస్తుందనీ శ్రీ విద్యాలంకార్ హామీ ఇచ్చారు. పాతగిర్నీ విషయం మాత్రం లిక్విడేషన్‌లోనేఉందన్నారు. పారిశ్రామిక ట్రస్టునిధిలోని వివిధ పరిశ్రమల కిచ్చిన మొత్తాలను తెలుపుతూ బొగ్గుగనులు జాతీయీకరణ స్థాయిలోనే నిర్వహింప బడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

పంచదార పరిశ్రమ మనదేశంలో హోటాహోటీలపై అభివృద్ధి చెందవలసి ఉండగా నిజాం పంచదార ఫ్యాక్టరీని జాతీయీకరించితే లాభం ఉండదు కాబట్టి అటువంటి చర్య ప్రభుత్వం తీసుకోదనివిద్యాలంకార్ వివరించారు. అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనానికి ప్రభుత్వమిచ్చిన 15 వేల గ్రాంటు నాయన సమర్థించారు.

అసెంబ్లీలో నేడు యీ డిమాండ్లపై చర్చసందర్భంలో యు. పి. పి. సభ్యుడు జె. వెంకటేశం, ప్రతిపక్ష నాయకుడు వి. డి. దేశపాండేలు పారిశ్రామిక నిర్వహణకు కార్మికులసహకారం చేయవలసిందనీ, బొగ్గుగనుల నిర్వహణ తమపరంచేయవలసిందనీ పరుసనకోరి ప్రభుత్వంకన్న ఎక్కువ విజయాలు సాధించగలమని చాలెంజిచేశారు. ఉద్ధవరావుపాటిల్, కె. అనంతరెడ్డి సి. హెచ్. వెంకటాచారావు, పి. వాసుదేవ్, రంగారావు దేశ్‌ముఖ్, అన్నాజీరావుగవాలేలు ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని పలుదృక్పథాలతో విమర్శించారు. కాంగ్రెసుసభ్యులు రుక్మాజీపటేల్, రతన్‌లాల్ కొటేలా, ఎస్.ఎల్. శాస్త్రిగార్లుకూడా చర్చలో పాల్గొన్నారు.

శ్రీ విద్యాలంకార్ తమ ప్రసంగంలో దేశంలోనుండు ప్రేడ్ యూనియన్ ఉద్యమం సక్రమముగా నడవాలంటే రాజకీయనాయకులు ట్రేడ్‌యూనియన్‌రంగాల్లో వ్యవహరించరాదని కోరారు.

నగరంలో నిషేధాజ్ఞలు

హైద్రాబాద్, మార్చి 19

పబ్లిక్ గార్డెన్స్‌వద్ద ఊరేగింపులు, సమావేశాలు జరుపరాదన్ననిషేధాజ్ఞను 21 వ తేదీ ఉదయంనుండి 24 వ తేదీ ఉదయం నుండి 24 వ తేదీ అర్ధరాత్రి వరకు తిరిగి అమలు పరుస్తూ నేడు పోలీసు కమిషనర్ ఉత్తర్వులు జారీచేశారు.

ప్రజాస్వామ్యం, సామ్యవాదం దబ్బరకాదు

ఇండియా అహోరాత్రాలు కష్టించాలని నెహ్రూ ఉద్బోధ

చండీగడ్, మార్చి 19

విదేశీ జ్ఞానసత్వానికి కారకములైన మలమలతత్వాలను దూరముచేసుకోనిదే ప్రజాస్వామ్యంగాని, సామ్యవాద వ్యవస్థా స్థాపనంగాని దబ్బరకాగలదని ప్రధాని నెహ్రూ నేడిచ్చట బహిరంగసభలో హెచ్చరించారు.

పర్వతంకురుస్తున్నా నేలాది హిందువులు, సిక్కులు, నెహ్రూప్రసంగాన్ని శ్రద్ధాసక్తులతో వినాన్నారు.

ఇండియా ప్రజాస్వామ్యంలో విజయంపొందుతుందా లేదా అని ప్రపంచదేశాలన్నీ వీక్షిస్తున్నాయి. ఈ నాడుగల స్వర్ణావకాశాలను వినియోగించుకొని ఆర్థిక అసమానత్వాలను తొలగించుకొనేందుకు ప్రజలు అహోరాత్రాలు పాటుపడాలని నెహ్రూ ఉద్బోధించారు. చండీగడ్, భాక్రానాంగల్‌లు పంజాబ్‌కు గౌరవప్రతిష్ఠల తార్జించాయని ఆయన పేర్కొన్నారు.

దారిద్ర్య నిర్మూలనలోనే దేశవైభవం ఉన్నదనీ యీ దృష్టితోనే ద్వితీయ పంచవర్ష ప్రణాళిక తయారవుతున్నదనీ నెహ్రూ తెలిపారు. ఇతర దేశాల్లో 20, 25 సంవత్సరాల కృషితో సాధించబడిన విజయాలనే ఇండియా ప్రజాస్వామ్య పద్ధతిని సాధించదలుస్తున్నదనీ ఇండియాసామర్థ్యంవల్ల తన విశ్వాసం పెరుగుతున్నదనీ నెహ్రూ అన్నారు.

(యు. పి- ఐ)

కాంబోడియా ప్రిన్స్ నోరాం భోపాల్ ప్రయాణం

న్యూఢిల్లీ, మార్చి 19

కాంబోడియా ప్రిన్స్ నోర్డాం సిహనౌక్ యీవేళ బయలుదేరి భోపాల్ వెళ్ళారు. అక్కడాయన బౌద్ధ శిశాలను, మతప్రాధాన్యంగల స్థలాలను సందర్శిస్తారు. అక్కడనుండి ఆయన సాంచిస్తూపాలు చూడడానికి వెళ్ళుతారు.

ప్రధాని నెహ్రూ, కేంద్రమంత్రులు, ఢిల్లీలోని నేపాల్ ప్రజలు పాలం విమానాశ్రయంలో ఆయనకు నేడు వీడ్కోలిచ్చారు.

(యు-పి-ఐ)

చేనేత కార్మికుల ఊరేగింపు

20 వ తేదీన చేనేత వారోత్సవాల ప్రారంభం

హయిద్రాబాద్, మార్చి 19

హయిద్రాబాదులో ద్వితీయ అఖిలభారత చేనేత వారోత్సవాలు మార్చి 20 ఉదయం అలంకరింపబడిన ఎద్దుబండ్లలో చేనేతకార్మికులు ఊరేగడంతో ప్రారంభమవుతాయి. తర్వాత ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు వారాయణగూడాలోజరిగే చేనేతకార్మికుల సమావేశంలో లాంఛన ప్రాయముగా చేనేతవారోత్సవాల ప్రారంభిస్తారు. ఈ సమావేశంలో కుమారిపద్మజానాయుడుకూడా ప్రసంగిస్తుంది

ఇటువంటి సమావేశాలే జిల్లాల్లో కూడా జరుగుతాయి.

హైద్రాబాదురాష్ట్రంలో చేనేత పరిశ్రమద్వారా ప్రజల్లో 30 వంతుల మందికివస్త్రంలభిస్తున్నది. ఈపరిశ్రమ 7 లక్షలమందికి జీవనోపాధిగా ఉంటున్నది. ఈ పరిశ్రమ ఎక్కువగా కరీంనగర్, వల్గొండ, వరంగల్ మహబూబ్‌నగర్, మెదక్, గుల్బర్గాజిల్లాల్లో ఉంది. హయిద్రాబాద్ చేనేతకార్మిక కేంద్ర సహకారసంస్థక్రింద 150 సహకారసంస్థలు పనిచేస్తున్నాయి.

ఒరిస్సాలోనివ్యవసాయ ప్రదర్శన కేంద్రాలు

భువనేశ్వర్, మార్చి 18

రాష్ట్రంలోని ప్రతిప్రాంతంలోను వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాలను స్థాపించడానికి ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయించినది.

వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ టి.ఎన్. నాయక్ నిన్న ఒరిస్సాశాసన సభలో ఈ విషయాన్ని ప్రకటించారు.

ప్రతి సబ్ డివిజన్‌లోను వ్యవసాయ క్షేత్రాలను స్థాపించాలను సంకల్పంలోని ఆశయం పరిశోధన ఫలితంగా రైతులకు కూడ చేరాలనే ఆశతో ఉన్నానని తెలుపుతున్నవి. వ్యవసాయ విద్యను అభివృద్ధిపరచి అభివృద్ధియంతో ప్రభుత్వం 28 హైస్కూళ్ళలో ప్రధాన వ్యాయత్నింగా వ్యవసాయాన్ని విచ్ఛిక విషయంగా పెట్ట సంకల్పించినదని మంత్రి అన్నారు.

ఇండో-ఈజిప్టు మైత్రీ సమితి

న్యూఢిల్లీ, మార్చి 18

పుర ప్రముఖులు, పార్లమెంటుసభ్యులు, రచయితలు, జర్నలిస్టులు నేడిక్కడ సమావేశమై ఇండో-ఈజిప్టు మైత్రీసమితి యేర్పాటుకు 11 మంది సభ్యులుగల అడ్‌హాక్ కమిటీనేర్పాటు చేసింది.

ఈకమిటీలో శ్రీ పుచ్చలపల్లిసుందరయ్య ఎం-పి, ప్రధాని పార్లమెంటరీ కార్యదర్శి సాదత్ అలీఖాన్, డా॥ ఎ- కృష్ణస్వామి ఎం-పి, శ్రీమతి శకుంతలా బాటియా ప్రభృతులున్నారు.

ఈసమావేశం భారత-ఈజిప్టు ప్రజల ముఖ్య సాంస్కృతిక, సాంఘికబంధాలను పెంచడానికి దోహదంచేసే చిత్తనియమావళిని ఆమోదించింది.

ఈజిప్టుప్రధాని కర్నల్ నాసర్ ఏప్రిల్ రెండవవారంలో న్యూఢిల్లీవచ్చినప్పుడు ఆయనకీ దీనికి ప్రారంభోత్సవము చేయాలని ఈసమితి నిర్వాహకులు కోరుతున్నారు. యు-పి ఐ

ఏనుగు మార్కు
బూట్ పాలిష్
ఇవాటర్‌ప్రూఫ్ బాట్లనూ, శపులనూ మరియూ ఇతర పాదరక్షలకు వాడిన ఎక్కువకాలము మన్నుతుంది
(ఇండియా) లిమిటెడ్.
పెంచరీ మిల్స్, ఎదుట.
బొంబాయి 3- 3
ఫోన్ నెం. 60605

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 4280
జయ సం॥ ఫాల్గుణ బ॥ ౧౧
ఆదివారము

చేనేత పరిశ్రమ

మన దేశమందలి కుటీర పరిశ్రమలలో చేనేత పరిశ్రమ అగ్రస్థానాన్ని వహిస్తున్నది. కొన్ని లక్షల కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్న యీ పరిశ్రమను కాపాడి రక్షణ కల్పించి మిల్లుగుడ్డలపోటీచేనిది నలిగిపోకుండా చూచుటకై ఇండియా ప్రభుత్వం సర్వవిధాల ప్రయత్నిస్తున్నది. అన్నిస్టేట్లలో వ్యాపించియున్న యీ పరిశ్రమకు సహాయముచేసే అభిప్రాయముతో మిల్లు బట్టలపై ప్రత్యేక పన్నువిధించి అట్టి ఆదాయాన్ని చేనేత పరిశ్రమపై వినియోగించుట జరుగుచున్నది. ఈ పరిశ్రమను మధ్యవర్తుల బారినుండి కాపాడుటకై సహకార సంస్థల స్థాపన విరివిగా జరిగినది. ప్రస్తుతం మనదేశంలోనున్న సుమారు 29 లక్షల మగ్గాలలో సుమారు 8 లక్షలు సహకారసంస్థల ఆధీనంలోనికి వచ్చినవి.

ఇంతకుపూర్వం చేనేత కార్మికులు తాము నేసిన బట్టలను తామే ఊరూరుతిరిగి అమ్ముకోవలసి వస్తూయుండెను. అవసరం కొద్ది వారు తక్కువధరకు విక్రయించుచుండిరి. సహకార విక్రయశాలను స్థాపించి, మార్కెటులో చెలామణి కాగల క్రొత్త డిజైనులు తయారుచేయించి వివిధ స్టేట్లు కృషి చేయుచున్నవి.

కేంద్రప్రభుత్వంచే లభిస్తున్న సబ్సిడీలు యీ పరిశ్రమ అభివృద్ధికి కారణభూతములగుచున్నవని చెప్పక తప్పదు. 1954-55 సంవత్సరంలో వివిధస్టేట్లు అభివృద్ధిస్కీములపై రెండున్నర కోట్ల రూపాయలు వెచ్చించదలంచుచున్నవి. ఇట్టి స్కీముల కొరకు కేంద్రప్రభుత్వం ఆరున్నరకోట్ల రూపాయలు స్టేటు ప్రభుత్వాలకిస్తున్నది. ఈ 9కోట్ల రూపాయలు వ్యయపరచి మరికొన్ని మగ్గాలను సహకార సంస్థల ఆధీనంలోనికి తెచ్చి అభివృద్ధిస్కీములు అమలుపరచవలసియున్నది.

ఒక్కొక్క రాష్ట్రము ఒక్కొక్క విధమైన చేనేత వస్త్రాలు తయారుచేయుటయందు నేర్పు కలిగియున్నది. హైద్రాబాద్ రాష్ట్రములో హిమ్రూ, కిన్‌కాబ్‌లు, ధోవతులు, చీరలు, పట్టువస్త్రాలు మున్నగునవి తయారగుచున్నవి. హైద్రాబాద్ హిమ్రూలు ప్రపంచఖ్యాతి గాంచియున్నవి. హైద్రాబాద్ స్టేటులో యీ రంగములో సహకారోద్యమము గాంచిన ప్రగతి గమనించదగియున్నది. స్టేటులోని లక్ష 49వేల మగ్గాలలో లక్ష 30వేలు సహకారకేంద్రాల ఆధీనంలో నున్నట్లు తెలియవస్తున్నది. ప్రతిశతి 87మగ్గాలు సహకారసంస్థల ఆధీనంలో నుండుట సంతసింపదగిన విషయము. కాని యీ సంస్థలను నేర్పుతో విస్వార్థముగా నిర్వహించుట అవసరం. ప్రభుత్వ సబ్సిడీవలననైతేమి మేలురకపు డిజైన్లతోగూడిన దృఢమైన వస్త్రాలు నేయుటవలన నేమి చేనేతవస్త్రాల విక్రయము కొంత సులభమైనదని చెప్పవలెను. తత్కారణముగా చేనేత కార్మికుల వ్యక్తిగత ఆదాయం పెరుగుచున్నది. అంతేగాక నిరుద్యోగుల సంఖ్యగూడ తగ్గిపోవుచున్నది. గ్రామీణ ఉద్యోగాలలో వ్యవసాయం తరువాత అగ్రస్థానాన్ని వహించి అనాదినుండి మన దేశంలో సజీవంగా నున్న యీ పరిశ్రమ తిరిగి పూర్వ ఉన్నతదశ నందుకొనే సూచనలు కానవస్తున్నవి. మన చేనేత వస్త్రాలకు విదేశ మార్కెట్లుకూడ యేర్పడుచుండుట సంతసింపదగిన విషయము. అఖిలభారత చేనేత బోర్డు చేయుచున్న కృషి నియీ సందర్భంలో ప్రత్యేకంగా ప్రశంసించవలెను. నేటినుండి వారందినములు జరుగుచున్న ద్వితీయ అఖిలభారత చేనేత వారోత్సవాలు విజయవంతంగా సాగునని ఆశిస్తున్నాము. ఈ వారంలో చేనేత వస్త్రాలపై మరికొంత తగ్గింపు అమలులోనికి వస్తూయున్నది. ఈ తగ్గింపు వలన అందరూ లాభపడవచ్చును.

భూదాన కార్యకర్తల సమావేశం

స్వామీరామానందతీర్థ అధ్యక్షతన గాంధిభవన్‌లో

హైద్రాబాద్, మార్చి 19

స్వామీరామానందతీర్థ అధ్యక్షతన గాంధిభవన్‌లో హైద్రాబాద్ జిల్లా భూదానసమితి కార్యకర్తల సమావేశం నిన్నటిదినం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్యులు డిప్యూటీ రెవెన్యూమంత్రి పి. హనుమంతరావు, జనార్దనరావుదేశాయి, ఉమ్మెత్తల కేశవరావు, రామకిషన్‌భూత్, కె. కె. పాణిగ్రాహి, కె వైద్యనాథన్, పి, వి. నరసింహారావు, చుండిజగన్నాథం వి. శ్రీనివాసరావు, శ్రీహరి ఎం-ఎల్-ఏ గురుచరణదాస్ నక్సేనా.

ఈ సమావేశంలో సమితిఇంతవరకు చేసినకృషి సమీక్షింపబడినది. 3878 మంది నుండి 105833 ఎకరాలభూమి సేకరింపబడినది. 1954 ఏప్రిల్ వరకు భూములులేని వారికి 10505 ఎకరముల 10 న్నర గుంటలభూమి పంచబడినది. 1954మే నుండి 1955 మార్చి వరకు 19507 ఎకరముల 23 న్నర గుంటల భూమి పంచబడినది. ఇదంతాకాకుండా 30112 ఎకరాల 34 గుంటలు 6311 భూములులేని వారి కుటుంబాలకు పంచబడినది.

వచ్చే రెండు నెలలలో మిగిలిఉన్న మొత్తంభూమిని పంచివేయుటకు ఈ సమావేశంలో నిర్ణయింపబడినది.

ఆచార్య వినోబాభావేతొలిమారు భూదాన ఉద్యమాన్ని ప్రారంభించిన పోచంపల్లిలో స్మరకమైన స్మారకచిహ్నాన్ని ఏర్పరచుటకు నిర్ణయం జరిగినది. ఈ పని కె. వైద్యనాథన్‌కు అప్పగించబడినది.

ఆచార్య వినోబాభావే భూదాన ఉద్యమాన్ని ప్రారంభించిన ఏప్రిల్ 18వ తేదీనుండి భూదాన వారాన్ని ఒకటి ప్రారంభించుటకు నక్సేనా చేసిన ప్రతిపాదన అంగీకరింపబడినది.

ఏప్రిల్ మూడవ వారంలోహైద్రాబాద్ జిల్లాలోను మే రెండవ వారంలో బీడ్‌లోను, మే మూడవ వారంలో రాయచూర్‌లోను భూదాన కార్యకర్తల శిబిరాన్ని నిర్వహించుటకు ఒక నిర్ణయం జరిగినది. మే మొదటి వారంలో తిరిగి భూదాన కార్యకర్తల సమావేశం జరుగగలదు. [ఎ-ఎన్-ఎస్]

పారిశ్రామిక ఆర్థిక కార్పొరేషన్

బొంబాయి, మార్చి 19

భారత ఇండస్ట్రియల్ క్రెడిట్ మరియు ఆర్థిక కార్పొరేషన్ ఆర్థిక సహాయం అవసరమైన సంస్థలనుండిదరఖాస్తుల స్వీకరించి వాటి స్థితిగతుల దృష్ట్యా సహాయాన్ని ఇవ్వవలెనో లేదో నిర్ణయించుకొనగలరు.

మూషికానికి అణా

ఎలుకల సంహారానికి అస్సాం ప్రభుత్వ చర్య

జోర్హాట్, మార్చి 19

నాగాహిల్స్‌జిల్లాలో దండబడిన ప్రతిఎలుకకు ఒక అణా పారితోషికము యివ్వడానికి అస్సాంప్రభుత్వం నిశ్చయించినది- దీనికై రాష్ట్రప్రభుత్వం రు- 63 వేలను మంజూరు చేసినది.

మద్యనిషేధమే ప్రభుత్వ లక్ష్యం

మధ్యప్రదేశ్ ఆర్థికమంత్రి ప్రకటన

నాగపూర్, మార్చి 19

మధ్యప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ బిరిజిలాల్ బియానీ ప్రభుత్వ అధికారి విధానంపై జరిగినచర్చకు విధానసభలో సమాధానమిస్తూ క్రమంగా మద్యనిషేధాన్ని అమలుజరపడమే ప్రభుత్వ విధానమని అన్నారు.

పూర్తిగా మద్యనిషేధాన్ని అమలు జరపడంలో ఆర్థికసమస్య ఒకటే అయితే రెండుకోట్ల రూపాయల రాబడిని వదులుకోవడానికి ప్రభుత్వం సిద్ధముగా ఉన్నదని శ్రీ బియానీఅన్నారు. మానవులు ఈ త్రాగుడు అలవాటుపై పూర్తి విజయాన్ని సాధించడానికి ఇంకా అనేక అవరోధాల్ని అధిగమించవలసి ఉన్నదని ఆయనన్నారు. యు.పి-ఐ

స్పీకర్ దృష్టిని ఆకర్షించడం

దుస్సాధ్యంగా ఉందని శ్రీరాములు వివరణ

హైద్రాబాద్, మార్చి 18

నేడు రాష్ట్ర శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంఅయిన తరువాత శ్రీ జి. శ్రీరాములు (యు-పి-సి) లేచి ఏ అంశంపైనయినా ప్రసంగించేవారి ఎన్నిక విషయమై చాల కాలంక్రితం తాను స్పీకర్ (శ్రీ కాశీనాథరావు వైద్య) దృష్టికి తెచ్చానన్నారు.

స్పీకర్ దృష్టిని ఆకర్షించడం అసాధ్యమని ఒకోసారి ఏదో అంశంపై వ్యవహరించడానికి తయారైవచ్చిన వారికి అవకాశమే లభించదని శ్రీరాములుగారన్నారు.

స్పీకర్ సమాధానం చెబుతూ ఏ సభ్యుడైనా స్పీకర్ దృష్టిలో పడతేమంటే తాను ఏమీ చేయలేనన్నారు.

ఒక నిర్ణీత అంశంపై ఎంతమంది సభ్యులు మాట్లాడ గోరుతారోస్పీకర్ ముందుగా తెలుసుకొని ఆ ప్రకారం సమయాన్ని విభాగించాలని శ్రీ శ్రీరాములు సూచించారు.

అట్టి అలవాటులేదని స్పీకరు అన్నారు. ప్రసంగించగోరే ప్రతిసభ్యుడూ స్పీకర్ దృష్టిని ఆకర్షించాలి. అతడలా చేయలేకుంటే స్పీకర్‌ను పిలువవచ్చుగూడ.

స్త్రీ దారుణ హత్య

ఖమ్మం, మార్చి 19

చిన్నముంగలప్రాంతవాసిని అయిన దింతనిప్పు నర్సమ్మఅనే ఆమెను ఎవరో బ్రతికిఉండగా బావిలో పాతిపెట్టడంద్వారా దారుణంగా హత్యచేశారు.

అయ్యగారిపేటలో దోపిడి

మధిర తాలూకా అయ్యగారిపేటలో మోతాబట్టి సత్యనారాయణకుచెందిన రు 1750 రొక్కంతోనూ రు.3000 విలువైన వస్తువుల్ని యిటీవల ఎవరో నంగ్రహించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యాదవ మహాసభ

హైద్రాబాద్ రాష్ట్ర యాదవ మహాసభ ఖమ్మంశాఖ 15వ తేదీన సమావేశమై రాతి పాఠశాలల్ని నిర్వహించడానికి నిర్ణయించింది. యాదవులకు సభద్వారా మేకలు, గొర్రెలు మున్నగు వాటిని కొనడానికి అప్పులిప్పించాలని ప్రభుత్వాన్ని కోరింది.

(ఎ-ఎన్-ఎస్)

నిజాం కళాశాల పూర్వ

ఆంధ్ర విద్యార్థులసంఘంకళాశాలలో

జరిగిన పూర్వ తెలుగువిద్యార్థుల సమావేశంలో విర్పడింది. హైకోర్టు ప్లీడర్ శ్రీ జి.విజయరాఘవాచారి (సికింద్రాబాద్(అధ్యక్షులుగను, శ్రీ కె. నారాయణరావు కార్యదర్శిగను ఎన్నుకొనబడ్డారు. శ్రద్ధగలవారు సికింద్రాబాద్ రాణిగంజిలోని 7941—ఇ నంబరుగల అధ్యక్షుని ఇంటికి తెలుపవచ్చును.

నెహ్రూను ఎదుర్కొన్న రిక్షావాలా

పరిశీలనకు బొంబాయి డిప్యూటీ పి.జి.సి. రాక

నాగపూర్, మార్చి 19

మార్చి 12 వ తేదీనప్రధాని నెహ్రూ యిక్కడికి వచ్చినప్పుడు ఆయనకారు పైపుకత్తితో దూకిన నళారాజిల్లాకు చెందిన బాబూరావు లక్ష్మణ్‌అనే వానివిషయమై దర్యాప్తుచేసేనిమిత్తం బొంబాయి పోలీసుడిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీప్రవీణసింగ్‌జీ నేడిక్కడకు వచ్చారు.

పరిశీలనా నిర్వహణ సమావేశానికి ఢిల్లీవెళ్ళిన ఈపోలీసు అధికారి ఆవ్యక్తిని చూడడానికి ప్రత్యేకంగా నాగపూర్ వచ్చారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం పోలీసు డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ బి.ఎం. శుక్లా దర్యాప్తులో తదర్యాప్తు సాగుతున్నది.

పోలీసులు దాదాపుగా దర్యాప్తును పూర్తిచేశారు. వారికృషి మార్చి 26 వ తేదీతో పూర్తిఅవుతుంది. పోలీసులు ఆనంఘటనను స్వయంగా చూసిన అనేక మంది అనధికారులను కూడా పరీక్షించారు.

బాబూరావు రిక్షాలో "గోఫాన్" త్రాడు నాలుగుచుట్టూకుల బరువుండేరాయి పోలీసులకు కనబడినవి.

ట్రాఫిక్ అవరోధాన్ని కలిగించినేరానికి మేజిస్ట్రేట్ ముందేదారుకోర్టులో యిప్పటికే విచారణజరుపబడుతున్న బాబూరావు తొందరగా విచారణను ముగించమని మేజిస్ట్రేట్‌కు ఉత్తరం రాశారు. (యు-పి-ఐ-)

విదేశీ బొమ్మలు వికారంగా ఉంటాయి

ఢిల్లీలో బొమ్మలప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ నెహ్రూ

న్యూఢిల్లీ, మార్చి 19

ప్రధానినెహ్రూ నిన్నసాయంత్రం యిక్కడ "శంకర్స్ వీక్లీ" పత్రిక నిర్వహించిన అంతర్జాతీయ బొమ్మల ప్రదర్శనానికి ప్రారంభోత్సవంచేశారు. ఇట్టి ప్రదర్శనాలలో యిదే మొదటిది. ఇది మూడువారాలపాటు ఉంటుంది.

భారతదేశం 42 విదేశాలనుండి సేకరించిన 1200 బొమ్మలు, కీలుబొమ్మలు పిల్లలు చూడడానికై ఈప్రదర్శనంలో ఏర్పాటుచేయబడినవి. నేటిప్రారంభోత్సవానికి హాజరైన పిల్లలసంఖ్య చాలా తక్కువగావుంది. ఈవిషయాన్ని ప్రధానినెహ్రూ ప్రస్తావించారుకూడా

ప్రధాని ప్రసంగిస్తూ ఇండియాలో అపూర్వమైన యిట్టి ప్రదర్శనాన్ని ఏర్పాటుచేసిన శంకర్‌ను అభినందించారు.

ఈప్రదర్శనం పిల్లల్ని వేడుకపరచడంతోపాటు పెద్దల్నికూడా ఆకర్షించాలని శ్రీనెహ్రూఅన్నారు. అందమైన ఈబొమ్మలు, కీలుబొమ్మలపై దృష్టి ప్రసరించడం పెద్దలకు బాల్యంపైగల భావాలు, ఆలోచనలు జ్ఞాపకానికి వస్తాయి. ఈప్రపంచంపట్ల వేడుప్రజలు చాలా వేడుకను కనబరుస్తున్నారని నెహ్రూ అన్నారు. దురదృష్టవశాత్తు మానవజాతి మనలిదై యువకత్వపు ఉత్సాహాన్ని కోల్పోతున్నది.

ఇట్టి ప్రదర్శనం జీవితంలో సంతోషదాయకమైన విషయాలపై ఎక్కువగా ఆలోచించేటట్లు చేయునని శ్రీ నెహ్రూఅన్నారు. "మన మన్నితత్వం చాలావరకు తుందగించి పోతున్నది. ఇట్టిప్రదర్శనమే ఈమన్నితత్వాన్ని తిరిగిరేకెత్తించగలదు" అని శ్రీనెహ్రూ అన్నారు.

ఎక్కువ ఖరీదైన బొమ్మ ఎక్కువ ఆకర్షవంతమైనదనే అభిప్రాయాన్ని నెహ్రూ ఆమోదించలేదు విదేశాలనుండి భారతదేశానికివచ్చే బొమ్మలు చాలావరకు వికారంగా ఉంటున్నవని అవి పిల్లల్ని ఆకర్షించలేవని నెహ్రూ అన్నారు. అట్టిబొమ్మల్ని పిల్లలకు యివ్వడం తనకుయిష్టం కాదన్నారు.

కంబోడియా యువరాజు నార్దం వర్మతో ప్రదర్శనానికి వచ్చిన ప్రధానికి "శంకర్స్ వీక్లీ" తరపున శ్రీమతి జాస్వాగతమిచ్చినది. కేంద్ర మంత్రులు రాయబారులు తదితర ఉన్నతోద్యోగులు ఈప్రదర్శనాన్ని తిలకించారు. రష్యా, చైనాలనుండి ఎక్కువబొమ్మలు వచ్చినవి. (యు.పి.ఐ.)

మరణంపై ప్రయోగాలు

బిజ్నౌర్, మార్చి 19

తాను తిరిగి పెళ్ళాడాన్ని పోయినలో లేదో అని తన శక్తిని పరిశీలించే నిమిత్తం ఒక 35 ఏండ్ల వ్యక్తి తన కుమారుడిని చంపినాడు.

నయ్యద్ ఉల్లాఅనే ఈవ్యక్తి పోలీసులకు తన తప్పిదాన్ని తెలియజేస్తూ తాను మంత్రశక్తుల్ని అభ్యసిస్తున్నానని తన ఏడేండ్ల కుమారునిపై వీటిని ప్రయోగించగోరానన్నారు.

ఈ "ప్రయోగం" విఫలమై నయ్యద్‌ఉల్లా అరెస్టయినాడు. (జి. ఓ. ఐ)

దోపిడిదొంగల స్వైర విహారం

ఒకనిహత్య, స్త్రీకితీవ్రగాయాలు

అహ్మదాబాద్, మార్చి 19

కైరాజిల్లా నాడియద్‌కు 5 మైళ్ళ దూరంలోగల దవాపుర గ్రామంలో గతరాత్రి ఐళ్ళేనులు కు పాకులు యితర లాటిఆయుధాలు ధరించిన దోపిడిదొంగలు జట్టుపడి ఒకనిహత్య చేశారు. ఒక స్త్రీ తీవ్రంగా గాయపడినది.

ఈ దొంగలు ఒక ధనికుడైన పొగాకు వ్యాపారి ఇంటిలో ప్రవేశించి అతనిభార్యను తీవ్రంగా గాయపరిచి 10వేల రూపాయలరొక్కంతో పాటు చాల ఆస్తి దోచుకొన్నారు. ఆ తరువాత వారు ప్రక్కయింటిలో ప్రవేశించి రొఖ్కం, ఆభరణాలు అపహరించారు.

ఈ దొంగలు పారిపోకుండగా కొందరు గ్రామస్థులు వారిని చెండిడించారు. అప్పుడు దొంగలు కాల్పులు సాగించారు. ఒక హరిజనునికి తీవ్ర గాయాలు తగిలి కొంతసేపటికి చనిపోయాడు.

పోలీసులు వెంటనే ఈ గ్రామానికి వచ్చి దర్యాప్తు ప్రారంభించారు [యు. పి. ఐ]

రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్

న్యూఢిల్లీ, మార్చి 19

రాష్ట్రాల పునర్నిర్మాణ కమీషన్ ఈ మాసాంతములో జయపూర్, ఆబూ పర్వతం, అజ్మీర్‌లలో పర్యటిస్తారు. ఈ కమీషన్ మార్చి 27వ తేదీన జయపూర్‌లోను, 28వ తేదీన ఆబూపర్వతం వద్ద 30వ తేదీన అజ్మీర్‌లోనూ సమావేశము జరుపుకుంది.

(యు. పి. ఐ)

గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్

ఖమ్మంలో ఆపబడబోనందుకు అసంతృప్తి

ఖమ్మం, మార్చి 19

1955 ఏప్రిల్ మొదటి తేదీనుండి గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఖమ్మంలో ఆగబోవడంలేదు. రైల్వే బోర్డు ఎక్స్‌ప్రెస్ స్టీమరు హెచ్చింపుటకై ఈ నిర్ణయాన్ని తీసుకొన్నది.

ఖమ్మం నేడు పరిపూర్ణమయిన జిల్లాగా చేయబడినది. కేంద్రమయినా ఖమ్మానికి ఉన్న సౌకర్యాలను తగ్గించివేసినది. ఖమ్మం వ్యాపారస్తులు రైల్వే బోర్డుయొక్క ఈనిర్ణయంపట్ల అసంతృప్తినివెల్లడిస్తున్నారు. ఖమ్మంలాటి ప్రధానమయిన రైల్వేస్టేషనులో ఎక్స్‌ప్రెస్ ఆగకపోవడం అసంతృప్తికి కారణమవుతున్నదని తెలుపబడుతున్నది. రైల్వే ఉన్నతాధికారులకు వినతి పత్రాలు పంపుకొనబడినవి.

(ఎ-ఎన్-ఎస్)

పిల్లల పార్కు వద్ద కార్మికుని మృతదేహం

శక్కర్‌నగర్, మార్చి 19

భాజాహుసేన్‌అనే కార్మికుని మృతదేహంమార్చి16వ తేదీన పిల్లలపార్కు వద్ద మునిసిపల్ పనివారలకు కనిపించినది. పోలీసులు పోస్టుమార్టం జరిపినతరువాత పాతిపెట్టారు. మృతదేహాన్ని తీసుకొనివెళ్ళేటప్పుడు 500 మంది కార్మికులు పాల్గొన్నారు.

ఈ కార్మికుని హత్యకుతగిలిన పరిస్థితులలోనికి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (ఎ. ఎన్. ఎస్.)

భార్యలు, పుత్రికల అమ్మకం

లక్నో, మార్చి 19

ఉత్తరప్రదేశ్‌లోని కొండ జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో కుమార్తెలు, భార్యల్ని అమ్మే అలవాటు యిప్పటికీ ఉన్నదని రాష్ట్ర శాసనసభలో నరేంద్రసింగ్ భీమ్ చెల్లడించారు.

ఈ దురలవాటును అంతం చేయడానికి ప్రభుత్వం శాసనం చేయాలని ఆ సభ్యుడు కోరాడు.

ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ మాట్లాడుచు ఈవిషయమై దర్యాప్తు జరుగుచున్నదన్నారు.

కమ్యూనిజం ఓటమి

సంస్కరణల ద్వారా సాధింపవచ్చునని బౌల్స్

న్యూయార్క్, మార్చి 19

భారతదేశములో యు-ఎన్.రాయ్ వారిగా పనిచేసిన చెస్టర్ బౌల్స్ అభివృద్ధి పథకాలద్వారా కమ్యూనిజాన్ని ఓడింపవచ్చునని భారతదేశంనుకూ పిస్తున్నదని ఇక్కడఅన్నారు.

ఇండియా ఆఫ్రికాల్ మూడునెలలు పర్యటించి వచ్చిన బౌల్స్ కమ్యూనిస్టులను ప్రజలు అధికారానికి ఎన్నుకొనగలరని తాము ఆశింపమని అన్నారు.

ప్రజలకు మీరు నిర్మాణాత్మకంగా విరుయినా చేయగలిగి వారి పరిస్థితుల భాగంచేస్తే కమ్యూనిజాన్ని వారుకోరరు అని తెలిసారు.

యు. పి. ఐ

కమ్యూనిస్టు ఎం. ఎల్. ఏ. సభ్యత్వం రద్దు

పాటియాల, మార్చి 19

పెప్సు శాసనసభలోగల నలుగురు కమ్యూనిస్టు సభ్యులలోను ఒకడైన జతేదార్ హర్దిత్‌సింగ్ భట్టల్ సభ్యత్వం ఎన్నికల ట్రిబ్యునల్ రద్దుచేసింది. ఈ కమ్యూనిస్టుఅభ్యర్థి నాలుగుఓట్ల మెజారిటీతోనే ఎన్నికబడ్డారు. ఇకనికి పోలైనఓట్లలో కొన్ని చనిపోయిన వారు లేక జైలులోఉన్నవారికి చెందినవని కాంగ్రెస్‌సభ్యుడు శ్రీఎస్.నహార్‌సింగ్ పిటీషన్ పెట్టాడు జతేదార్ సింగ్ నేడు అసెంబ్లీకిరాగా కొందరు అభ్యంతరం తెలిపారు. కాని అధికార సమాచారం తెలియలేదని స్పీకర్ అన్నారు. (యు.పి ఐ)

ప్రముఖ అడ్వకేటు గంగాఖేడ్కర్ అస్తమయం

హయిద్రాబాద్, మార్చి 19

గోవిందరావు గంగాఖేడ్కర్ అను ప్రముఖ అడ్వకేటు 65వ యేట నిన్న చనిపోయారు.

హైద్రాబాద్ హైకోర్టులో పెంచి మరియు బార్ సభ్యులు ఆయన అస్తమయానికి సంతాపం తెలిపివచ్చారు.

ప్రధానన్యాయమూర్తి శ్రీపతిరావు పాల్గొన్నట్కర్ తన తీవ్ర సంతాపాన్ని తెలియచ్చుతూ గంగాఖేడ్కర్ రాష్ట్రంలోని ప్రముఖ లాయరు అన్నారు. ఆయన హయిద్రాబాద్ పబ్లిక్ సర్వీసు కమీషన్ మరియు అపిలేట్ కమిటీకి సభ్యుడుగా నియమించబడినారు.

అడ్వకేటు జనరల్ శ్రీ ఎస్. ఎస్. రాఘవన్ మరియు అడ్వకేటు రంగాచార్ తమ సంతాపాన్ని తెలిపారు. సంతాప సూచకంగా నిన్న హైకోర్టు మూసివేయబడింది.

ఇండో-ఫ్రెంచి సాంస్కృతిక సమితి

న్యూఢిల్లీ, మార్చి 19

విదేశాంగ వ్యవహారాల డిప్యూటీ మంత్రి అనిల్ కె- చందా ఇండో-ఫ్రెంచికల్చరల్ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభోత్సవములో పాల్గొనుటకు పాండిచేరికి వెళ్ళారు.

అధికార ఒప్పందం సందర్భంలో జరిగిన ఒడంబడికను అనుసరించి ఈ సంస్థను ఫ్రెంచిప్రభుత్వం నడుపగలదు యు-పి-ఐ

ప్రకాశంగారి వైఖరి

హైద్రాబాద్ వర్గాల వ్యాఖ్య

(స్వకీయ విశేషిని)

హయిద్రాబాద్, మార్చి 19

హయిద్రాబాద్ రాజకీయవర్గాలు ఆంధ్రరాష్ట్రంలో జరిగే పరిణామాలను రాష్ట్రం విర్పడిన నాటినుండి శ్రద్ధగా పరిశీలిస్తున్నాయి. జనరల్ ఎన్నికలలో విశ్వకాంగ్రెసు అఖండ విజయాన్ని సాధించిన తరువాత ఈవర్గాలుతురింత శ్రద్ధను కనబరుస్తున్నవి. ముఖ్యంగా హయిద్రాబాద్‌లోని తెలుగు వారిలో ప్రత్యేక శ్రద్ధ కనబడుచున్నది. ప్రస్తుత ప్రదేశ్ కాంగ్రెసులోను, ప్రభుత్వంలోనుగల అధిక సంఖ్యాకులు వ్యతిరేకిస్తున్నా "విశాలాంధ్రం" అనే ప్రతిపాదన ఒకటి దీండుటంవలన ఈ 'శ్రద్ధ'కు ప్రాముఖ్యము ఉన్నదని ఒక ప్రముఖ కాంగ్రెసు నాయకుడన్నాడు

మరో కాంగ్రెసు ప్రముఖుడు ప్రస్తుత ఆంధ్ర రాజకీయాలను సమీక్షిస్తూ ప్రకాశంగారి కర్నూలు ప్రకటన ఎంతో సత్యంతో కూడినదని ఈ వృద్ధాప్యంలో ఆయనకు మనఃక్షోభను కలిగించడం అవాంఛనీయమని అన్నారు.

ఈసారి ఎన్నికలకుముందు ఆంధ్ర మంత్రివర్గం అధికారంలోఉండి అనేక గొప్ప పనుల్ని చేసింది. క్రొత్తగా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పింది. ప్రత్యేక హైకోర్టును స్థాపించింది. నందికొండ ప్రాజక్టు మొదటి పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికికృషిచేసింది. ఇంకా చిన్న ప్రాజక్టులు యితర విషయాలలో 13 మాసాలలో అద్వితీయమైన కృషిచేసి దేశంలోని అన్ని ప్రాంతాల వారి మన్ననలకు పాత్రమయింది ప్రస్తుతం కాంగ్రెసులో కలసిన వక్తానికిచెందిన శ్రీగౌతులచ్చన్న ప్రకాశం మంత్రివర్గం 13 మాసాలలో ఎన్నో గొప్ప పనులుచేసింది. కాని ప్రస్తుతం కాంగ్రెసులోచేరిన శ్రీ గౌతులచ్చన్న ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని శంకరరెడ్డిపంజి కాంగ్రెసుహార్టీలోని కొందరు బలపరచడం వలన మంత్రివర్గం పతనమయింది. కాని ఆంధ్ర ప్రజానీకం ఆ మంత్రులుతిరిగి సమర్థమైన విశ్వాసం ఉంచారనడానికి ఇద్దరు వర్గాలవారూ ఎన్నికలలో గెలుచుకోవడమే. శ్రీ పి. వి. జి. రాజారావుగట్టుకొని కొన్ని లక్షల ఖర్చుచేసిన కారణంగానే ఆ మంత్రివర్గంలోని కొన్నిటి విశ్వాసానంగారొక్కరే ఓడిపోవడం జరిగింది. అయినా ఆయన నిజాయితీ పరిపాలనానుభవం సమర్థతను ఎవరూ శంకించలేదు. వీరితో పాటు లోగడపరాజయం పొందిఉన్న మాజీమంత్రుల్నికూడ ఆంధ్ర ప్రజలు గెలిపించారు. నాయకులంత

కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘ అనుబంధం

గృహము-శిశుఅభివృద్ధి,సంక్షేమము

డి. పాల్. చౌదరి

ఆధునిక మానసికశాస్త్ర పరిశోధనలకు "శిశువుస్వయిత్ మానవునితండ్రి" అను సామెత నిలదినది. శిశు అభివృద్ధి సంక్షేమమునకు తాకు ఆ ఘాతములు ఆ శిశువు ఒక్కనికేకాక ఆతను చెంది ఉన్న పూర్తి కుటుంబము లేక సముదాయముపై ప్రభావము వేయగలవు. భారత దేశమునందు ఒకొక్క తడవ మనము శిశువుజాతికిఆస్తివంటివాడన్న విషయము మరచెదము. ఆతని అభివృద్ధి బాగోగులపైనే పూర్తిజాతి ఆరోగ్య సంక్షేమములు, సభ్యతా నాగరికతలను గూర్చి మనము చేయు క్లెయిము ఆధారపడి ఉండగలవు అభివృద్ధిపొందిన పెక్కు దేశాలలో శిశు సంక్షేమమునకు అధికప్రాధాన్య మివ్వబడుచున్నది.

శిశు మనస్తత్వమును బాగా అవగాహన చేసుకొన్నవారు గృహమే శిశువు శారీరక మానసిక ఉత్సాహోత్సుకుల ఇవ్వగలదని ఆరోగ్యకర పరిసరముల సృష్టింపగలదని చెప్పెదరు, మన జీవితపు ఎక్కువభాగమును ఇండ్లలోనే గడిపెదము. ఇండ్లలో మన జీవితముపై పడు మానసిక తదితర ప్రభావములు యావజ్జీవితము మిగిలి ఉండగలవు.

మూడవ వైట్‌హౌస్ కాన్ఫరెన్సులో శిశు నియమావళిలో ఈ దిశువ క్లాజు చేర్చబడినది.

"ప్రతి శిశువుకు గృహము, అది సమకూర్చు ప్రేమ భద్రతలు లేక శిశువు పాండురక్షణ అతని స్వగృహము యొక్క అవసరములకు ప్రత్యామ్నాయముగా పనిచేయగలవు."

శిశుఅభివృద్ధి సంక్షేమములో గృహముయొక్క ప్రాధాన్యమును నిరూపించ [illegible] అవసరము లేదు [illegible] నిరూపింపవచ్చును ఇది చారిత్రక సత్యము. దీనినిగూర్చి ఎన్నియో ఉదాహరణల ఇవ్వవచ్చును మనము శిశువుయొక్క ప్రాథమిక అవసరాలు, వాటిని గృహము ఎంతవరకు తీర్చగలదో విచారింతము.

శిశువు ఉత్సాహ ఉద్రేకముల గూర్చి ఎమ్.వి. కిల్స్ 'గృహసమస్య అను శిశువు' అను దానిలో ఈ విధముగా పేర్కొన్నారు.

"అన్ని మానసిక ఆందోళనలు వికాకులు శిశువులో ఉద్రేక జీవితమునకు కారణములు కాగలవు. బాల్యములోన ఇట్టి మానసిక పరివర్తనలు ప్రాముఖ్యమును భవిష్యత్ జీవితముపై ప్రభావమును వేయగలవిగా ఉండగలవు. అందువల్ల శిశువు మానసికంగా బాధలకు గురిఅయేటట్లుచూడగూడదు. అతని అవసరములు గమనింపవలేను. శిశువు అన్ని అవసరములలో పేర్కొనదగినది. అతనికి భద్రతాభావమును కల్పించుట. శిశువు శారీరక అభివృద్ధికి అధికశ్రద్ధ ఎలా అవసరమో అతనిపట్ల ప్రేమలో ప్రవర్తించుట ద్వారా మానసికంగా ఉత్సాహాన్ని ఇచ్చు అవసరము కలదు. శిశువులో భద్రతాభావమును కల్పించుటకు ప్రథమ ఆవశ్యకత తలిదండ్రులు అతనిపట్ల ప్రేమ వాత్సల్యములు ప్రదర్శించుట. కిల్లోలాలు చిక్కులు చికాకులతోకూడుకొన్న ఇల్లు తలిదండ్రుల మధ్య విభేదాలు శిశువుల ఆరోగ్యకర అభివృద్ధికి భంగకరములుగా పరిణమించగలవు కుటుంబము చీలిపోయి ఛిన్నాభిన్నమయిన అట్టివారి పిల్లలలో పెక్కు బలహీనతలు లోపములు ఉండగలవు. నేరమనస్తత్వము వారిలో అభివృద్ధి చెందగలదు దుఃఖకరమయిన జీవితము ఏర్పడగలదు.

భద్రతాభావమును కల్పించుటకు ప్రేమపడుట ప్రధానమైనది. తన స్వగృహములోనే స్వకుటుంబములోనే పిల్లలకు అధికప్రేమ లభించగలదు. కుటుంబ ఆర్థిక స్థితిగతులు ఏవిధముగా ఉన్నను పిల్లలపట్ల ఎక్కువశ్రద్ధనుచూపుట ప్రేమపడుట అవసరము లేనిచో శిశువు మానసిక సక్రమ అభివృద్ధికి ఉత్సాహము సహకారయుక్తమైన జీవితమునకు భంగము కలుగగలదు వ్యక్తిత్వమును ఏర్పరచుకొనుటకు గూడా గృహజీవితము ఎంతయో తోడ్పడగలదు. గృహమునందు తల్లి ఎప్పుడూ తండ్రిచే లక్ష్యింపబడుచుండిన పిల్లలలో గూడా స్త్రీలపట్ల అసూయత ఏర్పడి వారి భవిష్యత్ దాంపత్య జీవితముపై ప్రభావము ఏర్పడి అది సుఖకరముగా ఉండనేరదు అందువల్ల తల్లిదండ్రులు పిల్లలముందు గృహాభిప్రాయలను తెచ్చి వారి మానసిక ఉత్సాహానికి ఆరోగ్యానికి భంగం కల్పించగూడదు.

పిల్లల శారీరక అభివృద్ధినిగూర్చి గృహపరిసరములు ఇండ్లు ఎట్టి స్థలములలో ఉండవలెనో విచారింపవలెను బయలు ప్రదేశములు గ్రామాలకు చెందిన పిల్లలు వారి తలిదండ్రులవలెనే విశాల భావములను సాధారణ జీవితమును అలవరచుకొనెదరు. చిన్నపాటి ఇండ్లు మలినమైన పరిసరములలో పెరిగిన పిల్లలు పెక్కులోపములతో నేరస్థ స్వభావమును కలిగి ఉండగలదు. పిల్లలపైవారు పెరుగు పరిసరముల ప్రభావము అధికముగా పడగలదు పిల్లలకు విశాలమైన ప్రదేశములు ఆటపాటలకు వినోదక్రీడలకు అవసరము జనసమ్మర్దమగు ప్రాంతములందు వీరికి స్వేచ్ఛగా విహరించు సదుపాయములు ఉండబోవు, అందువల్ల వారు ఆరోగ్యకరముగా పెరుగక అవాంఛనీయమైన చర్యలకు దిగగలరు

గృహపరిసరములకు వలెనే గృహ అంతరంగక స్థితిగతులు పిల్లలపై ఎక్కువ ప్రభావాన్ని కలిగి ఉంటాయి. గృహము శుభ్రముగా ఉండి అందలి వివిధ వస్తువుల అమరిక సక్రమముగా ఉండుట గృహసభ్యులు ఆరోగ్యపారిశుద్ధ్య నియమముల సరిగా అనుసరించుటవల్ల పిల్లలు గూడా వానిని చూచి ఎంతయో నేర్చుకొనగలరు మానసికముగా శారీరకముగా సక్రమాభివృద్ధిని చెందగలరు.

శిశువు విద్యా వ్యాసంగములపై గృహజీవితము ఎట్టి ప్రభావమును కలిగింపగలదో పరిశీలింతము. శిశు విజ్ఞానమునకు విషయ గ్రహణకు కుటుంబము ప్రధాన ప్రాతిపదిక. పిల్లలు తొలుత తమ చుట్టుపట్ల వారి నుండే చాలా గ్రహింపగలరు. పిల్లలు ఈ సమయమున నేర్చుకొను కొన్ని విషయములు ప్రవర్తన వారి జీవితముపై శాశ్వత ముద్రను వేయగలవు. మనస్తత్వ శాస్త్రవేత్తలు అసూయా విద్వేషముల పిల్లల తమ ఇండ్లనుండే నేర్చుకొనగలరని చెప్పుచున్నారు పాఠశాలలోకొన్ని గంటలసేపు నేర్చుకొను విద్యయే ఎక్కువ ముఖ్యమైనది. ఇంటిలోనే శిశు జీవితమునకు చక్కని పునాది పడవలెను. వ్యక్తిగత ఆధ్యాత్మిక జీవితముపై కుటుంబ ప్రభావము ఉండగలదు. పిల్లలు తమ తలిదండ్రుల అలవాట్లు మత విశ్వాసములనే సాధారణముగా గ్రహింపగలరు. పిల్లలలో కుటుంబపు మత ఆధ్యాత్మిక విశ్వాసాలు కొన్ని స్థిరపడిపోయి వారు చర్చీలకు మందిరములకు వెళ్ళక పోయినా శాశ్వతముగా ఉంటాయి.

పిల్లల సక్రమాభివృద్ధికి కుటుంబము గృహజీవితము అధికముగా తోడ్పడగలదనుట నిర్వివాదాంశము వ్యక్తి సంబంధములు, కుటుంబ సంబంధాలు పిల్లలపై ప్రభావాన్ని వేస్తాయి. గృహమందు భద్రతాభావము లభించు ప్రేమ శ్రద్ధలు ఇతర స్థలములందు వారికి లభింపనేరవు.

పాఠశాలలు మొదలగు సంస్థలందు పిల్లలకు తమ స్వంతది అను భావము కలుగనేరదు. మానసికముగా శారీరకముగా ఎక్కువ భద్రతను అనుభవించలేదు. అనాథ శరణాలయములు తదితర సంస్థలలో పిల్లలకు తలిదండ్రుల నుండి లభించు ప్రేమ వాత్సల్యము లభింపనేరదు. ఇట్టి సంస్థలలో పెరిగిన శిశువు జీవితమునకు ఇండ్లలో పెరుగు పిల్లలకు చాలా భేదము ఉండగలదు. వ్యక్తిత్వమును ఏర్పరచుకొనవలసిన భవిష్యత్తుకు పునాదులను వేసుకొనవలసిన బాల్యదశ అతి ప్రధానమైనది. అందువల్ల ఒకసంస్థ స్వీయ కుటుంబము స్వీ య గృ హ ము కాజాలదు.

బాల్యజీవితము వ్యర్థముగా గడచుట దేశమునకే పెద్దనష్టము ఈ దశలో తగు అభివృద్ధి పాధింపకపోవుట మానవశక్తి అధికముగా నష్టపడుటకు కారణము కాగలదు. అందువల్ల పిల్లలను విద్యావ్యాసంగములకై ఇతర సంస్థలలో ఉంచుట ప్రోత్సహింపరానిది. కొంతకాలమువరకైనను పిల్లలను గృహజీవితమునుండి వేరుపరచుట తగనిది.

గృహమునకుగల ప్రాధాన్యము స్వల్పమైనదికాదు. ఇంటిలో తల్లి శిశువు అవసరముల తీర్చుచు సక్రమాభివృద్ధికి సంరక్షకురాలుగా వ్యవహరింపగలదు. తల్లి ఇంకొక దిక్కున పని చేయవలసి ఉన్నను నౌకరి చేయుచున్నను తను లేనికాలములో పిల్లల పోషణ, గృహజీవితములో వారికి లభింపవలసిన ప్రేమరక్షణలో లోపము రాకుండా అవసరము ఏర్పాట్లు చేయవలెను, తను లేనిలోటు పిల్లలు భావించేలా చేయరాదు. శిశువు అభివృద్ధికి గృహజీవితము ఎక్కువ ఆకర్షకముగా ఉపయోగకారిగా ఉండవలెను. అప్పుడే పిల్లలు తమ కుటుంబమునకు సమాజమునకు జాతికి భారము కాక ఒక ఆస్తిగా రూపొందగలరు. మన పిల్లలే మన ఆశలు, చిగురించే కోర్కెలు మన జాతికి మూలస్తంభాల వంటివారు, వారికి తగు రక్షణ భద్రతల ఇచ్చి వారి అవసరముల పూర్తిచేసి సక్రమ అభివృద్ధికి తోడ్పడవలెను.

పరిశ్రమలలో స్త్రీలు

శ్రీమతి పద్మినిసేన్‌గుప్త

పరిశ్రమలు ఈ క్రింది ప్రధాన వర్గాలుగా విభాగించబడినవి

కార్మాగారములు (ఫ్యాక్టరీలు)
తోటపని
రవాణాలు
బొగ్గుగనులు
వివిధమైనవి.

కార్మాగారముల విభాగంలో క్రమపరచబడినవి, క్రమపరచబడనివి అనే భాగాలున్నవి అందు కొండసవాటిని, వివిధములైన మిశ్రిత పరిశ్రమల్ని గురించి యిక్కడ చర్చించబడును.

1948 కార్మాగారాల శాసనం ప్రవేశపెట్టబడే నుండు ఈ సంస్థలు చాల జాలికరమైన పరిస్థితులలో వుండేవి. భారతదేశంలో కార్మికులపై రాయల్ కమిషన్ అనేక దుర్వినియోగాల్ని కనుగొన్నది. కాని క్రమపరచబడని పరిశ్రమలలో కార్మికుల పని, జీవన పరిస్థితుల్ని పెంపొందించడానికి అఖిలభారత ప్రాతిపదికపై చట్టరీత్యా చర్యగైకొనాలనే వారి సిఫార్సులు ఎన్నడూ అమలు జరపబడలేదు. నిజానికి బీడీ, తోట పరిశ్రమలలో (సి.పి లో) పరిస్థితులు ఎంత అధ్వాన్నంగా ఉన్నపంటే 1937 లో సి.పి. క్రమపరచబడని కార్మాగారాల చట్టం ఆమోదించబడింది. మద్రాసు నాన్-పవర్ ఫ్యాక్టరీల చట్టం 1947 కూడ దక్షిణ దేశంలోని దుర్వినియోగాలను బాగుపరచడానికి ప్రయత్నించింది. కాని 1948 ఫ్యాక్టరీల చట్టం పవర్‌గల చోట్ల 10కి ఎక్కువ, యితర ఫ్యాక్టరీలలో 20కి ఎక్కువ కార్మికులు నియమించబడిన అన్ని సంస్థలకు వర్తించి పనివారలకు శాసన సౌకర్యాల్ని కలిగించినది. ఈ పని కేవలం ఒక కుటుంబంచేతనే నిర్వహించబడే చోట మినహా పవర్ ఉన్నా లేకున్నా యితర ఉత్పత్తి సంస్థలకు కూడ ఈ చట్టాన్ని వర్తింప జేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం యివ్వబడింది. క్రమపరచబడిన ఆర్థిక, సాంఘిక పరిస్థితులు క్రమంగా అభివృద్ధి చెందినవి. దేశంలో సుమారు 3000 అట్టి సంస్థలున్నవి. సౌకర్యమయితే అవి పనిచేసే పరిస్థితులు అఖిల భారత చట్టంద్వారా స్థిరపరచబడాలి.

జీడిమామిడి ప్రాసెసింగ్ పరిశ్రమ కార్మికులలో స్త్రీలు నూరింట 90 మంది ఉండటంతో యిది అద్వితీయమైనది. 1948 లో తిరువాన్కూర్ కొచ్చిన్‌లో 655 ఫ్యాక్టరీలున్నవి. గత సంవత్సరాంతానికి ఈ సంఖ్య 603కు తగ్గినది, వీటిలో 169 జీడిమామిడి 155 త్రాడు 89 టీ. జీడిమామిడి ఫ్యాక్టరీలు ఎక్కువగా తిరువాన్కూర్-కొచ్చిన్‌లోని క్విలన్‌లో కేంద్రీకరించబడినవి. అక్కడ సుమారు 40,000 మంది స్త్రీలు పనిలో ఉన్నారు. మొత్తం కార్మికులలో వారు 95 శాతి ఉన్నారు. 1952లో దేశంలో 212 ఫ్యాక్టరీలు 52,817 కార్మికుల్ని నిలుపుకొనగా అందు 92,1 శాతి స్త్రీలున్నారు.

ఇటీవలే ప్రారంభమైనా జీడిమామిడి పరిశ్రమ జాతీయ ఆర్థిక వ్యవస్థకు చాల ప్రాముఖ్యత గలిగినది. ఈ చెట్టు 400 ఏండ్లకు పూర్వం పోర్చుగీసువారిచే భారతదేశానికి దిగుమతి చేయబడినది. తరువాత అది ప్రాముఖ్య వాణిజ్య పంట అయినది. స్థానికంగా పండువనేకాక ఆఫ్రికా నుండి పెద్ద మొత్తపు జీడిమామిడి దిగుమతి చేయబడి ఇండియాలో ప్రాసెస్ చేయబడును, దేశంలో చిన్న చిన్న తోటలలో యితర కాయలతోబాటు ఈ చెట్లను పెంచే రైతులనుండి గ్రహించిన జీడిమామిడి పాలనుండి ప్రాసెసింగ్ జరుగుతుంది. ఒకరైతు స్త్రీ నిత్యం మా యింటికివచ్చి నా చిన్న తనంలో జిడికాయల్ని అమ్మేది నాకు జ్ఞాపకమున్నది. ఆమె మాకు ఎంతో ఆనందకరంగా ఉండేది: ఆమె కాయలు ఎంతో మచికరంగా ఉండేవి. వాటిని సేగించి తినడం జరిగేది. వివాహంవలన కొట్టుకొని వచ్చే వంద్రుళేలలో జీడిమామిడి [illegible] పెరుగుతవి. భారతదేశంలోని తీర ప్రాంతంలో కన్యాకుమారి నుండి బొంబాయిలోని రత్నగిరి జిల్లావరకు, తూర్పుతీరంలోని శ్రీ కాకుళంవరకు వీటిని సేద్యం చేయడం జరుగుతున్నది. ప్రాసెసింగ్ పరిశ్రమలలో చాలమంది కార్మికుల్ని నియమించినా దాని కార్మిక పరిస్థితుల్ని గురించి ఎక్కువగా తెలియకుండెను భారత ప్రభుత్వ కార్మిక దర్యాప్తు కమిటీ 1944 లో జీడిమామిడి పరిశ్రమను పూర్తిగా విస్మరించినది. 1952 లో మంగుళూరులోని జీడిమామిడి కార్మిక సంఘం భారత ప్రభుత్వానికి ఒక మెమొరాండంను సమర్పిస్తూ దక్షిణ కనరాలోని కొన్ని యిబ్బందుల్ని వివరించి పరిస్థితుల్ని దర్యాప్తు చేయవలసిందిగా కమిషన్‌ను కోరింది. ఫలితంగా పచ్చిన నివేదికనుండే నేను ఈ సమాచారాన్ని గ్రహించాను "భారత దేశంలోని జీడిమామిడి ప్రాసెసింగ్ పరిశ్రమలోని కార్మిక పరిస్థితుల దర్యాప్తు" అనేది ఈ నివేదిక శీర్షిక.

కొద్ది లిమిటెడ్ కంపెనీలు మినహా జీడిమామిడి ఫ్యాక్టరీలోని పనివారలు ప్రతి సంవత్సరాంతంలో డిస్‌ఛార్జి చేయబడి తిరిగి నియమించబడుతారు. తొక్కతీయడం, వరసగా ఏర్పాటు చేయడానికి స్త్రీలు నియమించబడుతారు. రిక్రూట్‌మెంట్ సామాన్యంగా ఫ్యాక్టరీ గేటుపద్ద జరుగును. పనిగంటలు రోజుకు 8, వారానికి 48. ఓవర్ టైము సామాన్యంగా ఉండదు. ఈ ఫ్యాక్టరీలు 1948 నాటి ఫ్యాక్టరీ చట్టపు నిబంధనలకు లోబడివున్నా, కార్మికులకు చక్కనిలైట్లు, వెంటిలేషన్‌గల ప్రాంతాలనే ఏర్పాటు చేసినా పైనివేదిక ప్రకారం పనిచేసే పాకలు యింకనూ పరిశుభ్రంగా ఉంచబడవచ్చును. కాయల్ని వేగించడం, పైతొక్కలనుండి విచిత్రమైన నూనె రావడంవలన పరిశుభ్రంగా ఉంచడం కొంత కష్టమేకూడ. ఆ నూనె చేతినిని వేయకుండా ఉండడానికిగాను కార్మికులు కాయల్ని ఒలిచేటప్పుడు చేతికి దుమ్ము లేక బొగ్గుపొడి రాసుకొంటారు "గుంటూరు, శ్రీకాకుళం జిల్లాలలో ఈపని చేయడానికి ఉపయోగించే పాకలు చాలదిన్నవి పని వారలు వంగితేసేగాని క్రిందికి ఉండే పైకప్పులుగల ఈ పాకలలోనికి ప్రవేశించలేరు ప్రవేశించిన తరువాత వంగకుండా తిన్నగా నిలబడలేరు.'' ఎక్కువమంది పనివారలుండే సందర్భాలుకూడ వున్నవి క్రాసవేటి నడుపాయాలు చేయబడినవి కాని కడుగుకొనే సౌకర్యాలుగాని, బట్టల్ని పెట్టుకొనే తావులు కానిలేవు. "తమ పనిలో బట్టలు చాల మలినం కాగల యిట్టి పనివారలకు అట్టి సౌకర్యాలు ముఖ్యం" అని ఆ నివేదిక పేర్కొన్నది. పనివారలు నేలపై క్రింద కూర్చుంటారు "కార్మికులు పని చేసేటప్పుడు బల్లలపై కూర్చొన కోరకున్నా, వారు కూర్చుండడానికి తక్కువ ఎత్తుగల కర్రపీటల్ని ఏర్పాటుచేస్తే వారికి అధికశ్రమతప్పుతుంది." అన్ని ఫ్యాక్టరీలలోను ప్రథమచికిత్స పెట్టెలుండాలి కొన్ని విశ్రాంతి షెడ్డులను ఏర్పాటు చేసినవి, బొంబాయిలోగాని, గుంటూరు లేక శ్రీకాకుళంలోగానిగల ఏ ఫ్యాక్టరీ కూడ క్రేష్ (పిల్లల సంరక్షణశాల)ను కలిగి లేదు ప్రసూతి సౌకర్యాల విషయమై బొంబాయి ప్రసూతి సౌకర్యాలచట్టం రత్నగిరిజిల్లాకు వర్తించడం లేదు మద్రాసు చట్టం వర్తిస్తున్నది.

అనేక క్రమపరచబడని సంస్థల్లోని పరిస్థితులకు ఉదాహరణం ఉంటుందని భావించి ఒకేఒక మిశ్రిత పరిశ్రమపై యింతగా వివరించాను. ప్రత్తిగిర్నీలు, ప్రెస్‌లలో అధమమైన పరిస్థితులున్నవి 1885 ఫ్యాక్టరీ కమీషన్‌కు ఒకసాక్షి యీ విధంగా చెప్పారు. "గిన్నింగ్ ఋతువు 8 మాసాలపాటుంటుంది. అందు 5 మాసాలు వారు ఉదయం 5 గంటలనుండీ పనిచేస్తారు. మిగిలిన మూడు మాసాలలో రాత్రింబవళ్లు పనిచేస్తారు. పనివారలలో అధికులు స్త్రీలు. గిన్నీలు, ప్రెస్‌లు, భోజనాలకు నిలిచిపోవు. వారు గిన్నీలవద్దే భోజనంచేస్తూ అదే సమయంలో పనిచేస్తుంటారు. ఈ విధంగా మూడొంతులు నిద్రపోతూ గిన్నీలకు అడ్డంగా పేరుడం కూడ జరుగుతుంది. రోడ్డుమీద పాలనుడుస్తున్న శిశువు ఒక నిముషం పాటు తగి తరువాత యంత్రాలలోనికి వస్త్రాన్ని విసరుతాడు. పూ [illegible] 24 గంటలలో [illegible] చేయవచ్చును .. స్త్రీలు గిన్నీల భాగాలుగా, ఆ సంస్థకు చెందిన వారిగా చూడబడతారు'' (భారతదేశంలో పెట్టుబడిదారీ విధానపు అభివృద్ధి డా॥ బుచ్‌మన్ పే 304–5) అట్టి పరిస్థితులు నేడు లేవు. అయినా క్రమపరచబడని పరిశ్రమలలో పనిచేసే స్త్రీల పని మరియు సాంఘిక పరిస్థితులను బాగుపరచడంలో నష్టమేమీ ఉండదు. గిన్నీలు, ప్రెస్‌లలో నియమించబడిన మొత్తం కార్మికులలో స్త్రీల శాతి 41.5. తరువాత పొగాకు (40 శాతి) ఆహారం (22.6 శాతి) రసాయనాలురసాయనిక ఉత్పత్తులు, లోహపదార్థాలు (14.2 శాతి) వస్తాయి. స్త్రీలు బీహార్, బొంబాయి, హైద్రాబాద్, మైసూర్‌లలోని సిగరెట్ ఫ్యాక్టరీలలో ముఖ్యంగా నియమించబడినారు. సిగరెట్లలో పొగాకు నింపుట లేక పేకింగ్‌లకు ఎక్కువగా స్త్రీలు నియమించబడుతారు. బొంబాయిలోని మాక్రోపోలో కంపెనీమినహా స్త్రీలను నియోగించే అన్ని సిగరెట్ ఫ్యాక్టరీలలోను ప్రసూతి సౌకర్యాలు కల్పించబడుచున్నవి. ఈ ఒక్క ఫ్యాక్టరీలో 1951–52 లో అట్లుకోరిన వారు లేరని తెలుస్తున్నది. మద్రాసులో మొత్తం 86,810 మంది మహిళా కార్మికుల కు 25,351 పొగాకు, 21,620 మంది టెక్సుటైల్సు 21,126 నురు ఆహార ఫ్యాక్టరీలలో నియమించబడిరి.

పొగాకుకు సన్నిహితంగా వుండేవి బీడీ ఫ్యాక్టరీలు. అవి బెంగాల్, బీహార్, మధ్యప్రదేశ్‌లలో ఎక్కువగా ఛోటా నాగపూర్‌వద్ద గ్రామీణ ప్రాంతాలలో వ్యాపించి వున్నవి. బీడీ పరిశ్రమ సక్రమంగా నిర్వహించబడని సంస్థలలో ముఖ్యమైనది. ఈ పని ఒక ఋతువులోనే జరుగుతుంది. హాజరీ క్రమంగా ఉండదు. పనిగంటలు ఎక్కువగా నుండును. పని 7,8 గంటలవరకు పొడిగించబడినా లెక్కకోసారి అర్ధరాత్రివరకుకొనసాగును. చాలపని స్త్రీలచే యింటిదగ్గర చేయబడుతుంది వారు కవరులు తయారు చేసి పొగాకుతో కుదించి ఫ్యాక్టరీలలో పాకింగ్ చేస్తారు. బీడీ ఫ్యాక్టరీలలో అనేకం ఈ ఫ్యాక్టరీల చట్టంక్రిందకు రాలేదు నేసేపని కోయడం నుండి బీడీలకు అంతిమ స్వరూపాన్నివ్వడం వరకు మారుతుంది. మద్రాసులో స్త్రీలంతా యింటివద్ద పనిచేస్తారు.

(5 వ పేజి చూడుడు)

పిల్లల్ని శాసనం రక్షించాలి

శ్రీ. వి. వి. శాస్త్రి

ప్రభుత్వం ఉన్నతమైన సంరక్షకురాలు పిల్లల సంక్షేమం ఆ నేది నాగరిక ప్రభుత్వ తొలిచర్య కావాలి వివేకం సమర్థతగల తలిదండ్రులు తమ పిల్లలకుఏమి కల్పిస్తారో వాటిని ప్రభుత్వం కల్పించాలి.

మనదేశంలో తలిదండ్రులలో అధిక సంఖ్యాకులు బీదవారు అమాయికులు. ఇప్పుడు బాల్య వివాహాలు కొంతవరకు నిషేధించబడినా పిల్లల తలిదండ్రులు కొన్ని సందర్భాలలో వారే యిరుయల రక్షణలో ఉండటం జరుగుతుంది. పిల్లల పరిపోషణ, పెంపకాల బాధ్యతను తాము స్వీకరించే స్థితిలో లేనప్పుడే వారికి పిల్లలు కలుగుతారు. కుటుంబం ఏవిధంగావున్నా ప్రస్తుత సమాజ వ్యవస్థలో అది ముఖ్యవిభాగం. ప్రభుత్వం కుటుంబంపట్ల శ్రద్ధవహించును అందులో జన్మించిన పిల్లలందరినీ పరిపోషించడానికి కుటుంబమే శ్రద్ధ వహించాలి. కాని కుటుంబం పిల్లలకు తన కర్తవ్యాన్ని నిర్వహించేటట్లు చూడటం ప్రభుత్వ ధర్మం సామాన్య శిశువుకు తలిదండ్రులకు మారుగా ఆ విధంగా వ్యవహరించగల వారు పెరుగావుండరు. సరియైన గృహం చక్కని వాతావరణాన్ని కల్పించును నిర్లక్ష్యంనుండి వారిని రక్షించాలి. ఈ నిర్లక్ష్యం యింటిదగ్గర నీరరికంవలన వచ్చినదయితే ప్రభుత్వం ఆ శిశువును తగు విధంగా పెరిగేటట్లు సేవాసహాయాన్ని కల్పించాలి.

పిల్లల ఉద్యోగం

భారత రాజ్యాంగపు 24వ ఆర్టికల్ ఫ్యాక్టరీలు, బొగ్గుగనులు యితర కష్టమైన పనిగలచోట్ల మాత్రమే పిల్లలు పనిచేయరాదని నిషేధిస్తుంది దీనిని బట్టి యితరత్రా పిల్లల ఉద్యోగానికి అవకాశం ఉంటుంది. 14 సంవత్సరాలకు తక్కువ వయస్సుగల పిల్లలందరికీ ఉద్యోగాన్ని నిషేధించేటట్లు ఈ ఆర్టికల్‌ను ఏ విధంగా సవరించాలి అనే విషయం పరిశీలించబడవలసింది. 14 సంవత్సరాల వయస్సువరకు నిర్బంధ విద్య ప్రవేశపెట్టబడి, ఈవిద్య పిల్లల పూర్తి కాలాన్ని వినియోగించుకొనేదైతే విద్యా ప్రణాళికకు, పిల్లల ఆరోగ్యానికి ప్రతిబంధకం కలుగకుండా ఆ శిశువుకు ఉద్యోగం కల్పించడం సాధ్యపడదు. తేలికైన స్వల్పకాలికపని చాల ప్రయోజన కరమని బీద తలిదండ్రులు చెప్పవచ్చును. అయినా ఇది ప్రత్యేక పరిస్థితులలో పర్యవేక్షణ క్రిందనే ఆమోదించబడాలి ఇది పిల్లల్ని దోపిడీ చేయడమవుతుంది. బీదలైన తలిదండ్రులు పబ్లిక్ అసిస్టెన్సు కార్యక్రమం క్రింద ప్రయోజనాలకు ప్రయత్నించాలి. తమ ఆదాయానికి తోడుగా ఉండే నిమిత్తం తమ పిల్లల వేతనాల కొరకు చూడరాదు

పిల్లలకు ప్రదర్శించే చలన చిత్రాలను ఆమోదించడం, నటించే పిల్లలు స్టూడియోలోనికి అనుమతించడం విషయమై కూడ శాసనాలున్నవి. పిల్లలు దురలవాటులకు లోనయి పాడయిపోకుండా వుండేటట్లు పిల్లల కార్యకలాపాలు కంట్రోలు చేయబడాలి.

తలిదండ్రులు లేనివారు, నిర్లక్ష్యం చేయబడినవారు, బహిష్కరించబడిన వారు లేక ఆపదలోనున్న పిల్లలు కొందరున్నారు. వీరికి చట్టరీత్యా రక్షణ ఉండాలి. లేకుంటే యిట్టి పిల్లలు వీధుల వెంబడిపడి నేరాలకు కూడ పాల్పడే జీవితాన్ని గడుపుతారు. ఇట్టి పిల్లల రక్షణలో ప్రస్తుతం కొంతవరకు శ్రద్ధవహిస్తున్న వాలంటరీ సంస్థల అనుభవం ప్రకారం వారు సమాజంలోని ఏపనికైనా అలవడగలరు. వీధుల వెంబడి తిరిగే అనాథులైన పిల్లలకు వసతి, భోజనం, బట్టలు కల్పించి కాలగమనంలో తమ జీవనాన్ని వారే సంపాదించుకోగలిగేటట్లు శిక్షణ గరపబడాలి. గర్భస్రావం, శిశుహత్య, జానిసత్వం, అధిక శిశు జననానికి పరిష్కారం కాదనిని నేధించినప్రభుత్వంవారికివనతి కల్పించి శ్రద్ధవహించేపద్ధతికనుగొనాలి.

అవివాహిత మాత

బిడ్డనుకన్న వివాహం కాని స్త్రీ విషయమై సమాజం వ్యతిరేక భావం ప్రదర్శించినంత కాలం అట్టి శిశువు విషయమై కూడ సమాజం, శాసనం శ్రద్ధవహించాలి. వీరికై ప్రత్యేక గృహాలు ఏర్పాటుజేసి ఏ విధమైన ప్రశ్నా లేకుండా శిశువును తీసికొనేటట్లు, తగురక్షణ కలుగుతుందనే పూర్ణవిశ్వాసంతో ఆస్త్రీ విశ్వాసంతో బిడ్డను విడిచేటట్లు చూడాలి. దీనివలన బిడ్డకు న్యాయం కలుగడమే గాక స్త్రీ నిరాశనుండి రక్షించబడుతుంది. ప్రభుత్వం సాధ్యమైతే ఆమెకు గర్భం కలిగించిన శిశువు తండ్రిని కనుగొని ఈ ఖర్చువంతా అతనినుండి రాబట్టాలి. ఈ లోగా తల్లీ పిల్లల రక్షణ బాధ్యతను మాత్రం ప్రభుత్వం స్వీకరించాలి, ——

దక్షిణభారత రాష్ట్రాల్లోని సంక్షేమ విస్తరణ పథకాల కన్వీనర్ల సమావేశం

శ్రీమతి ఎం. రంగనాయకి

మద్రాసులో 1955 జనవరి 18, 19 తేదీలందు మద్రాసు, ఆంధ్ర, మైసూరు, కేరళ, హైద్రాబాదు రాష్ట్రాల సంక్షేమ విస్తరణ పథకాల కన్వీనర్ల సమావేశం క్షేత్రపర్యంగా అలంకరింపబడిన రాజాజీహాలులో జరిగింది. దీన్ని మద్రాసు ముఖ్యమంత్రి ప్రారంభించారు, సమావేశానికి కేంద్ర సాంఘిక సంక్షేమ సంయోధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ అధ్యక్షత వహించారు.

ఇటువంటి సమావేశం ఉత్సాహంగల సమాజ సేవికలను ఒకచో చేర్చడాని కుపయుక్తమౌతుంది. కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘపు సాంఘిక సంక్షేమ ప్రణాళికలను అమలు జరపడంలో లభించిన అనుభవము, ఏర్పడిన అభిప్రాయాలు పరస్పరం తెలుసుకోడానికి ఇది పనికివచ్చింది. ఆయా పథక ప్రాంతాల్లో సాంఘిక కార్యకర్తలకు ఎదురయ్యే కష్టనష్టాలను గురించి సరిగా అవగాహన చేసుకోడానికి ఇందువల్ల వీలైంది.

కర్తృత్వంతో మైన వ్యక్తిత్వంగల శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్‌వంటి మహిళచే తయారు చేయబడిన సంక్షేమ విస్తరణ పథక ప్రణాళికనుగురించి మద్రాసు రాష్ట్ర సాంఘిక సంక్షేమసలహా సంఘాధ్యక్షురాలు డా॥ శ్రీమతిరెడ్డితనస్వాగతోపన్యాసంలోఅభినందించారు. పూర్వగామి జాతియొక్క బాధ్యతలను భుజస్కంధాలపై వహించడానికి భారతీయమహిళలు ప్రపంచంలో ముందంజ వేశారనడానికిది తార్కాణమని ఆమె అన్నారు.

పిమ్మట కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘాధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ స్ఫూర్తిదాయకంగా తమ అధ్యక్షోపన్యాస మిచ్చారు. కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘ స్థితిగతులు, కార్యక్రమాలు, అవధి మున్న గుపిషయాలపై స్పష్టంగా ఆమెవక్కాణించారు. కేంద్రసంఘం వెయ్యి స్వచ్ఛంద సంస్థలకు 32 లక్షల రూపాయలవరకు సహాయం కావించినట్లామె తెలిపారు. మిగిలిన ప్రణాళికావ్యవధిలో దేశంలోని 4 వేల స్వచ్ఛంద సంస్థలకు సహాయం చేయడానికి మరో 81 లక్షల రూపాయలు కేటాయించబడ్డాయి. మహిళలు, పిల్లలు, అంగవికలుర సంక్షేమానికై కేంద్ర సాంఘిక సంక్షేమసంఘం ప్రారంభించిన 155 సంక్షేమ విస్తరణ పథకాలక్రింద 750 సంక్షేమ కేంద్రాలు పనిచేస్తున్నాయని శ్రీమతి దేశముఖ్ వివరించారు. దేశమంతటా విస్తరించిఉన్న యీ 155 పథకాలవల్ల దాదాపు 30 వేల గ్రామాల్లోని 30 లక్షల ప్రజల అవసరాలపట్ల శ్రద్ధ వహించబడుతున్నది ఈ పథకాలలో 1500 మందివరకు జీవనోపాధి లభించింది. ఇంతేకాక పట్టణ ప్రాంతాల్లో కుటుంబ సంక్షేమ కేంద

భారతీయ నాట్యం

భారతీయ నృత్య సంప్రదాయపు వైలక్షణ్యం

రచన శ్రీమతి రుక్మిణీదేవి అరుండేల్

ఇండియాలో నృత్య సంప్రదాయపు పుట్టు పూర్వోత్తరాలను చిత్రించాలంటే, అది కేవలం చరిత్రకారులకూ అకోవకేచెందిన పరిశోధకులకూ సాధ్యమయే విషయం కాదు. ఎందువల్లనంటే, ఈ నృత్య సంప్రదాయచరిత్ర ఒక ప్రత్యేకజాతియొక్క లేదా విశ్వమానవతయొక్క చరిత్రకంటే కూడా అతిరిక్తమైన ఒక సమస్యవిషయం. నిజానికి మన నృత్యసంప్రదాయ చరిత్ర అంటే మన ఆధ్యాత్మికచరిత్రే అనికూడా అనవచ్చును. జగత్తునూ దానికి మూలభూతమైన సత్తనూ మన నృత్యం వ్యక్తం చేయడానికి ప్రయత్నిస్తున్నది- పురుషుడియొక్క ప్రకృతియొక్క ఖేల అది. అనాదిగా భారతజాతిలో అనుగతమై వస్తున్న ఒక సృజనాత్మకమైన శక్తియొక్కరూపమేమనునృత్యం. చిత్రవిచిత్రగతులలో లయతాళధ్వనులద్వారా నృత్యం తనచుట్టునీలమైన జగత్తునూ దానికి మూలభూతమయిన ప్రకృతియొక్క స్వరూపాన్ని వ్యక్తం చేయడానికి ప్రయత్నిస్తుంది. మన మతం మనదర్శనశాస్త్రం ఇవికూడాఅందులో అంతర్లీనమై వుంటాయి. ఎందుదేశనంటే భారతదేశంలో మతం దర్శనశాస్త్రం అనేవి జీవితానికి పెడిపాసిన అతిలోకవిషయాలు కావు. భారతజాతిజీవితంలోఅవి జీవించిపోయాయి. మహర్షులనుంచీ అతి క్షుద్రమానవునివరకూ ఇవి అంతోయింతో రక్తగతమయాయి. ప్రతి మానవ వ్యక్తిలోనూ ఒక దివ్యాంశ వుంది. అచంచలమైన శాశ్వతసౌఖ్యంకోసం అంటే మోక్షంకోసం ఎడతెగని ఆకాంక్ష ప్రతివ్యక్తిలోనూ వుండి తీరుతుంది.

ఈగాఢమైన విశ్వాసమే తీర్చడం కోసమే ఉబాలాటా ఉవనిషత్తులూ, నాట్యం సంగీతం అనేవి పుట్టాయి. నిశ్శేషమైన ఆనందానుభూతిని సాధించిన దేవతలు తన్మయులై తాండవం చారంటే ఆశ్చర్యం లేదు. దేవతలే కాదు, ప్రతిమానవుడూకూడాఅంతిర్దృష్టితో జగత్స్వరూపాన్ని తనకుశక్యమైనంతవరకూ అవగాహనచేసుకొని, ఆ ఆనందాన్ని నాట్యంద్వారా వెలార్చకచ్చును. లోతుగాచూస్తే భారతదేశంలోనృత్య సంప్రదాయానికి జన్మస్థానమూ పరమార్థమూ ఇదే.

యోగానికి నామాంతరమే నృత్యం

మహాయోగి, నటరాజా అయిన శివుని తాండవం మన పురాణాలలో వర్ణించబడింది. భారతీయ నృత్యసంప్రదాయం యొక్క పారాతిన్యాన్నీ దాని స్వభావాన్నీ దీనినిబట్టే మనం గ్రహించవచ్చును. జగన్నాటక స్వభావాన్ని, దానిలో అనస్యూతమై ఉన్న ఏకత్వాన్నీ తన తాండవం ద్వారా శివుడుప్రదర్శిస్తాడు. ఆత్మకు జీవునికీ జతయగల అడ్డంకులను తొలగించి, సమాగమాన్ని సాధించడమే యోగమనీ, ఈ సమాగమం నృత్యం ద్వారా సిద్ధిస్తుందనీ, ఈ గాథ మనకు ప్రబోధిస్తోంది ఇందువల్లనే నృత్యం కేవలం శారీరకమయిన వ్యాయామ విన్యాసంకాక యోగం వంటిదని అంటారు.

సర్వజగత్తులోనూ ప్రాణంనరిస్తుంది జగత్తులోని ధ్వని వైవిధ్యం అంతా ఈశ్వరుని లోనుండే ఉద్భవిస్తుంది. ఆ మహానిర్ఘోషమే తాళధ్వనిగా నటరాజు నృత్యంచేస్తూ శబల రమణీయ మయిన ఈ విశ్వాన్ని తన వంకకు ఆకర్షించుకుంటాడు. గోపీజన పరివృతుడై, పరమాత్ముడు శ్రీ కృష్ణుడు బృందావనములో "రాసక్రీడ" చేస్తూ తన చుండి చేరువడిపోయిన నిఖిల ప్రాణులను తన నృత్యప్రభావంతో తన వంకకు లాగుతుంటాడు. రాసక్రీడా తన్మయులై గోపికలు శ్రీ కృష్ణునితో తాదాత్మ్యం అనుభవిస్తారు. ఈవిధంగానిఖిలజగత్తు మూలకారణమైనపరమాత్మునితోజీవాత్మనమగుసౌఖ్యాన్ని అనుభవిస్తుంది. యథార్థంగా మన నృత్య సంప్రదాయం యొక్క స్వభావం, దాని పుట్టుపూర్వాలూ ఇవి. ఈ ఆకర్షణతోనే, మహర్షియైన భరతుడు మన నృత్యశాస్త్రానికి తీరుతెన్నులు లక్ష్య లక్షణములూ ఏర్పరచారు.

నృత్యం ఈశ్వరారాధన

అన్ని కళలకుమల్యే వస్తుతః ఒక ప్రత్యేకత్వం వుందని మనవారి సిద్ధాంతం. భరతుడు తన నాట్యశాస్త్రములో, నాట్యాన్ని గురించేకాక, కవిత్వం, సంగీతం మొదలయిన వివిధ కళలను గురించీ, ప్రస్తావించి ఈ అన్నికళలకు సామాన్యమయిన సూత్రాలను సిద్ధాంతాలను క్రోడీకరించడానికి ఇదే కారణం. మానవులో సృజనాత్మకమయిన అన్ని శక్తులను ఈశ్వరార్పణం చెయ్యాలి. భగవత్పరంగా వాటిని ఆరాధించాలి అని మనవారి మతం. ఈ ఈశ్వరార్పణలో లలితకళలకు భారతీయులు ఇంత ప్రముఖస్థానం ఇవ్వడానికి ఇదే కారణం. శిల్పానికీ వాస్తు శాస్త్రానికీ దేవాలయాలు పుట్టిస్థలం. మహాకవులు తమ కృతులను ప్రధానవస్తువుగా దేవాలయాలలోనే ప్రజలకు, కుతూహలదేవారు తర్కశాస్త్రం చర్చలూ, దార్శనిక మీమాంసలూ దేవాలయాలలోనే జరుగుతూ వుండేవి. దేవతాపూజ జరిగేసమయాలలో నృత్యం సంగీతం ఏర్పాటుచేసేవారు, ఇందులో సంప్రత్యేకంగా ప్రతిదేవాలయంలోనూ కొందరు నట్టువాండూ గాయకులూ నియమించబడేవారు.

చారిత్రక సంప్రదాయాలు

భారతీయ నృత్య సంప్రదాయచరిత్ర లోతైనదిగా వుంది. భారతీయ నృత్య నాటక శాస్త్రాలకు మూలపురుషుడైన భరతుడురచించిన ఒకనాటకం శివపార్వతులముందు ప్రదర్శించబడిందనీ, భరతుని నాటక కళాకౌశలానికి ముగ్ధుడై శివుడు తనపరివారంలోని "తండు" అనే ఒక మేటినర్తకుణ్ణి భరతునికి నృత్య శాస్త్రకళా రహస్యాలను బోధించడానికి నియమించాడనీ, ఒక ఇతివృత్తంవుంది. "తండు" బోధించినశాస్త్రం కాబట్టి దానికి తాండవంఅని పేరువచ్చింది. ఇదేవిధంగా అనుద్దునియొక్క భార్యా, భాణుకూతురు అయిన ఉషకు పార్వతిగన నృత్యనరిని నేర్పింది. స్త్రీలు చేసేనృత్యానికి లాస్యంఅనిపేరు. ఉష తనలాస్యవిద్యను ద్వారకలోని స్త్రీలకు నేర్పగా అచిరకాలంగా దేశమంతటా వ్యాపించింది.

నృత్య శాస్త్ర గ్రంథాలు

క్రైస్తవయుగంలో నృత్యంఒక ప్రత్యేక కళగా రూపొందక పోయినప్పటికీ, సామాజిక కార్యకలాపాలలో దానికి కొంతప్రాముఖ్యం లభించినట్టు తోస్తుంది. చరిత్రాతీత యుగంలో దానికొన్ని పోకడలు మార్గాలు ఏర్పాటు అయాయి.

పాణిని కాలంలో, అనగా క్రీస్తుపూర్వం నాలుగవశతాబ్దిలో, శిలాలి కృశాశ్వుల కృత్యవిద్యకు కొన్నిసూత్రాలను లక్షణాలను నిర్దేశించారు.

భరతుని నాట్యశాస్త్రమే, యీ విద్యనురించి సవివరంగా వ్రాయబడిన శాస్త్రాలన్నిటికీ ప్రాచీనతమమైందిక్రీ. శ. ప్రథమశతాబ్దిలో ఇదిరచించబడింది. తమిళ సారస్వతంలో, సమకాలీనమైనరచన "శిలప్పాది కారం" అనేదిఒకటి లభ్యమైంది. "నాట్యశాస్త్రానికీ" "శిలప్పాది కారానికీ" గల సారూప్యాన్ని బట్టి, ఆకాలంలో దేశమంతటా, ఒకేరకమైన నృత్యశైలి ఈ ప్రచారంలో వుండివున్నట్లు అర్థంఅవుతుంది. ఆతర్వాతకాలంలో ఈవిద్యను గురించి అనేకరచనలు వెలువడ్డాయి. నందికేశ్వరుని "అభినయ దర్పణం" ధనంజయుని "దశరూపకం" సారంగదేవుని "సంగీత రత్నాకరం" తంజావూరు మహారాజు తులాజాజీ "సంగీత సారామృతం" తిరువాన్కూర్ మహారాజు బలరామవర్మ వ్రాసిన "బలరామ భారతం" మొదలైనవి ఎన్నెన్నో దొరికాయి.

జానపదకళ

ప్రాచీనకాలంలో దేశమంతటా ఒకేవిధమైన మార్గ నృత్యశైలి ప్రచారంలోవుండే దనడానికి ఆధారాలు లేకపోలేవు. అయితే కాలక్రమేణా ఈశైలిలో ప్రాంతీయభేదాలు బయల్దేరాయి. ఇలాబయలుదేరిన ప్రధాన నృత్య ఘణములు భరతనాట్యం, కథాకళి మణిపుర, కథక్ అని నాల్గురకాలుగా విభాగించవచ్చును. మణిపురీ నృత్యపద్ధతిలో, ప్రాంతీయ ప్రాబల్యమేకాక విదేశప్రాబల్యంకూడా కొంతవరకు కానవస్తుంది. "కథక్" లో విజాతీయ ప్రాబల్యముద్ర స్పష్టంగా కన్పిస్తుంది. ఇక, "కథాకళి" విషయం పురాతనకాలంనుంచీ వస్తున్న ఒక ప్రాంతీయ సాంప్రదాయంలో భరతుని నాట్య శాస్త్రసూత్రాలుకలిసి కథాకళిగా అవతరించింది. ముఖ్యంగా "ఔచిత్యం" విషయంలో ఈమేళవింపు కన్పిస్తుంది. అయితే భరతుని నాట్య శాస్త్రప్రకారం అభినయించకూడని కొన్నిఅంశాలను కథాకళి ప్రదర్శిస్తుంది. ఈ మాండలికాలను విడదీసిచూస్తే, ఈఅన్నిపద్ధతులకూకూడా మూలంఒకటేనని స్పష్టపడుతుంది.

కవిత్వంఅనండి, నాటకంఅనండి, లేదా నృత్యంఅనండి సంగీతంఅనండి, ఈఅన్నికళలకు కొన్ని సమానమైన సూత్రాలూ, ఆదర్శాలు వున్నాయి. రసానుభూతి కలిగించడమే అన్నికళలకూ లక్ష్యం.

కళాకారుడు ప్రేక్షకులలో ఒక అనుభవాన్ని రేకెత్తించి వారిలోకి ఆ రసాన్ని ఆస్వాదింప జేయటానికీ. కేవల వ్యక్తిగతానుభూతికిఎంతో తారతమ్యంవుంది. వ్యక్తిగతానుభూతిని సార్వజనీనమైన అనుభవంగా రూపాంతరం చేయగలగటమేకళ. నృత్యంలో ప్రదర్శించే హావభావాదులు విశ్వజనీనమైనవి. ఒక విషాదకరమయిన ఘట్టాన్ని ప్రదర్శించేటప్పుడుకూడా, ప్రేక్షకులలో ఆవిషాదాన్ని అతీతమైనస్థితి, ఆనందాత్మకమయిన రసానుభూతివైపో అంకురిస్తుంది. నర్తకునియొక్క కళాకౌశలంవల్లఅన్నిఅనుభూతులూ, ఆత్మకు నిసర్గలక్షణమైన ఆనందంలో పర్యవసిస్తాయి.

నవరసాలు

మనసిద్ధాంతం ప్రకారంరసానుభూతికినంబంధించిన ముఖ్యలక్ష్యలక్షణాలు ఇవి. శృంగార, హాస్య, కరుణ, వీర, రౌద్ర, భయానక, బీభత్స, అద్భుత, శాంతరసాలు అని మనవారు రసాలను తొమ్మిదిగా విభజించారు. భరత కాళిదాసాదుల కాలంలో, శాంతం ఒకరసంగా పరిగణించబడేది కాదు. అన్నిఉద్వేగాలూ కమించినస్థితే శాంతస్థితికనుక దానిని ఒకరసంగా వారు అంగీకరించలేదు. ఇక నర్తకునికళాసైపుత్రీప్రకటనకు ఎక్కువఅవకాశాలయిచ్చేరసం శృంగారం. శృంగారం ఒక్కటే అవరసమనీ, తక్కినరసాలు అందులోనుంచి జన్యమైనవనీ, భోజుడు సిద్ధాంతీకరించాడు. భారతదేశంలోని వివిధ నృత్యరీతులకూ జీవగర్రఅయిన భక్తిరసాన్ని ఆధ్యాత్మిక ప్రేమగా నిర్వహించవచ్చును. ఇకనర్తకునికి ముఖ్యంగా కావలసిన "భావం" ఈ అనుభావశక్తి- లేనిదే రసాన్ని ప్రేక్షకులలో ఉద్భవింప జేయగల్గటం అనంభవం.

గమ్యస్థానాన్ని చేరుకోడానికిగల మార్గాలు వివిధాలు; ఈవివిధమార్గాలలోనూ ప్రధానమైంది ఔచిత్యం' ఏకళఅయినానరే, సమాజంయొక్క శ్రేయస్సాధనే దాని ముఖ్యలక్ష్యం అయివుండాలని ఇందుకు అనువుగా అనుచితమయిన విషయాలను పరిహరించి ఔచిత్యాన్ని పాటించాలనీ, మనవారి ఆదేశం.

కళా ధర్మం

కళయొక్క ముఖ్యలక్ష్యం ఆత్మను ఉన్నతస్థాయికి ఉద్ధరించడమేగాని దానిని నీచపరచడం ఎంతమాత్రం కాదు. అందువల్లనే భరతుడు "లోకధర్మి" కీ "నాట్యధర్మి"కీ గల తారతమ్యాన్ని స్పష్టంగా నిర్వచించి, భారతీయ "కళలోకధర్మి"ని కాక(వాస్తవికతను కాక) తన ప్రత్యేక ధర్మాన్ని (ఆదర్శ దృక్పథాన్ని) అవలంబించాలని హెచ్చరించారు. అందుకనే ఔచిత్యాన్ని పాటించడం అవశ్యకం అని సిద్ధాంతీకరించబడింది. ఈ ఔచిత్య ధర్మాన్ని దక్షిణ భారతదేశపు "భరతనాట్యం" కృణీకరించినందువల్లనే, ఆ నాట్యశైలి యింతమించుగా ప్రచారంలోనుంచి అంతరించిపోయింది- కాని అదృష్టవశాత్తు ఇటీవల ఆదృక్పథం మార్చుకొని "భరతనాట్యం"మళ్ళీ పురోగతికి వచ్చింది.

"ధ్వని"

నృత్య ప్రదర్శనంలో ధ్వనికి ఎంతో ప్రాముఖ్యంవుంది. ఒక సూక్ష్మమైన అంగవిక్షేపంద్వారా ఎంతో అర్థాన్ని పరిస్ఫురింప జేయగల్గకమే ధ్వని. రామము శివనటనమును ఎక్కువపెట్టే ఘట్టాన్ని అభినయించాలనుకోండి చేతులోవిల్లు గాడిదానిని బోలిన పదార్థం గాని ఏదీ లేకుండానే, దాని అమితమైన బరువునూ దానిని వంచడానికి కావలసిన అతిలోకమైన శక్తినీ, రాముని నవయౌవ్వనాన్నీ రామపాత్రధారి అభినయించగల్గాలి-

క్షేత్రజ్ఞునియొక్క కొన్ని పదాలను అభినయించేటప్పుడు, శ్రీకృష్ణుని ఆగమనమునకోసం నిరీక్షించే కన్నెపడుచు మన సులో కరిగే కలవరాన్ని, తోడేరకరకాల మనో భావాలను కనులకు కట్టేటట్టు ప్రదర్శించాలి- ఇదంతా ధ్వని ద్వారానే సాధ్యం-

ఆధ్యాత్మికత

మననృత్య సంప్రదాయం ఇన్ని విధాలుగా చిత్రరించినలెనత్తి దేశంలోనే కాకుండా, బర్మా, కాంబోడియా, జావా, వంటిఅనేకదేశాలలో కూడా వ్యాపించింది- తంజావూర్ జిల్లాలో ప్రదర్శించబడే భాగవతమేళాలలోనేమి, కూచిపూడి నృత్యంలోనేమి, భరతనాట్యమూ. దేవదాసీలు చేసేసాదర్ అనే నృత్యాలలోనేమి, ఆధ్యాత్మిక దృక్పథం అడుగడుగునా ప్రతిబింబిక మౌతూ వుంటుంది. ఒక్క "కథక్"ను తప్ప, తక్కిన అన్నిరకాల నృత్యశైలులకు దేవాలయ ప్రాంగణమే నాట్యరంగంగా వుంటూవచ్చింది.

భరతనాట్య విధానాన్ని అనుసరించడం యొక్క స్వరూపస్వభావాలనూ, ఆశయాలనూ అభినయించడానికి వీలుగా మార్చుకోకూడదా? అని ఎవరైనా ప్రశ్నించవచ్చును- కాని, అట్లా మార్పు చేసినట్లయితే, ఆ నాట్యాన్ని మరి భరతనాట్యం అనడానికి వీలులేదు. ఎందువల్లనంటే, దీని లక్ష్యలక్షణాలు దాని లక్ష్యలక్షణాలు పూర్తిగా విరుద్ధం. నృత్యాన్ని ఈశ్వరునికి అర్పించే నైవేద్యమైన ఒక పూజా ద్రవ్యంగా కాళిదాసు వర్ణించాడు.

అయితే పైన చెప్పినదాన్నిబట్టి నృత్యకళ యిదివరకేపరాకాష్ఠ చెందిందనీ, యీదానిని అభివృద్ధి చేయడానికి వీలులేదనీ నా అభిప్రాయంకాదు. అనేకమంది ప్రతిభావంతుల పోషణ వల్లా, మార్గదర్శకత్వంవల్ల నృత్యకళ క్రమక్రమంగా ఎదిగి చెందుతూ వచ్చింది. కాని వారంతా కూడా ఆధ్యాత్మిక దృక్పథాన్ని కనుమరుగై పోనివ్వకుండా దానికే అంటిపెట్టుకొని వుంటూ మానవ స్వభావాన్ని పరిశుద్ధ పరచడానికీ, యీజగత్తు అంతా వస్తుతః ఒకటేఅనే భావన కల్గించ డానికి కృషిచేశారు

అన్నిమార్గాలూ దేవుని సన్నిధికే తాస్తాయి, అనే గాఢవిశ్వాసమే వారి కళా ప్రచారానికి ప్రాతిపదిక. భారతజాతి పూర్వంలోవలెనే నేడు కూడా ఇదేవిశ్వాసాన్నీ దృక్పథాన్నీ అలవరించి కొన్నట్లయితే, మన పురాతన నాట్య సంప్రదాయం అనుసరించి ఆ జీవితానికి ప్రతీకంగా రూపొందింది, అతిప్రాచీనమై కూడా నిత్యనూతనంగానూ, శాశ్వతంగానూ నిలిచిపోతుంది.

గోదావరి ఉత్తరపుకాలువ

హైదరాబాదు రాష్ట్రంలో అంతర్భాగమైన తెలంగాణాను "వేయి సరస్సుల వనుంధర" అని పిలుస్తూండడం అనాదినుంచి పరిపాటి. ఇక్కడ ఎక్కడచూచినా కనులపండువుగా చక్కని పరిదేలు కనబడుతూంటాయి. ఇక్కడి ప్రజలప్రధానాహారంవరి-దేశం నిండా జీవనదులు అనేకంప్రవహిస్తున్నప్పటికీ కష్టజీవులైన ఇక్కడి ప్రజలు చెరువునీటితోటే తమ వ్యవసాయం అంతటినీ సాగించుకుంటూంటారు-ఇక్కడి భూమివాలు వాయువ్యంనుంచి ఆగ్నేయంగా నుండటంచేత నదులుకూడా ఆదాలునే ప్రవహిస్తున్నాయి. ఇక్కడినదులలో ముఖ్యమైనవి గోదావరి, కృష్ణా, మంజీర యీనదులు నిరంతరం తెచ్చిపోసే నీటినంతనీ సద్వినియోగం చేసేకలంపుతో 20 సంవత్సరాలక్రితం మంజీరనదిపై నిజామ్‌సాగర్ రిజర్వాయర్ నిర్మించబడింది. ఇప్పుడు యీ ప్రాంతంనుండా ప్రవహిస్తున్న గోదావరీనది జలాలను వినియోగించుకోవడానికి గట్టియత్నాలు ప్రారంభమయాయి.

గోదావరి గొప్పతనం

వింధ్యపుదక్షిణాన ప్రవహిస్తున్న నదులన్నిటిలోకి గోదావరినది పెద్దది భారతావనిలోని పెద్దనదులలో ఇది ఒకటి. దీనిఅరగాని 1,15,337 చదరపుమైళ్ళు. 250,000 కోట్ల ఘనపుటడుగులనీరు ఏటాదీనిలో ప్రవహిస్తున్నది- బొంబాయి రాష్ట్రంలో నాసికా త్రియంబకంవద్ద పుట్టినయీ మహానది బారంగాబాదు జిల్లాలో పైఠాన్ దగ్గర హైదరాబాద్‌రాష్ట్రంలో ప్రవేశించి వర్ణాలదగ్గర ఆంధ్రరాష్ట్రంలోకి చొరబడుతున్నది. మంజీర, పూర్ణా, మానేరు, కడెంవంటిఉపనదులు యీ హైదరాబాదు రాష్ట్రంలోనే గోదావరితో సంగమిస్తున్నవి- వీటిలో కడెం ఆదిలాబాద్ జిల్లాలోపుట్టిఅదే జిల్లాలోవున్న పెద్దబెల్లాంపల్లి గోదావరిలోనికలుస్తున్నది.

గోదావరిప్రాజెక్టు

గోదావరి కాలువప్రణాళిక అనలు గోదావరి ప్రాజెక్టులో ఒకఅంతర్భాగం దీనిప్రకారం మానేరు, కడెంఉపనదులు రెండింటిపై ఒకొక్కటి ఆనకట్టలు గోదావరిపై రెండురిజర్వాయర్లు, కావలిగూడెం రిజర్వాయరును నిర్మించుటకు ప్రణాళికలు సిద్ధముచేయబడినవి. కుస్తాపురం (దిగువ ఆనకట్టనుంచి) నదికిరువైపులా ప్రవ్వబడే రెండుపెద్దకాలువలను ఒకదానిని ఉత్తరపుకాలువ, రెండవదానిని దక్షిణపుకాలువ పేర వ్యవహరిస్తారు-

కాలువ ప్రణాళిక

ఉత్తరకాలువ 35వ మైలుదగ్గర కడెంనదిని దాటవలసివున్నది. అక్కడ ఇనక డెంరిజర్వాయరులోకలసిపోతుంది ఆతర్వాతరెండవగట్టునుంచి ప్రారంభమయి మరొక 80 మైళ్ళుదూరం సాగుతుంది.

ఇక దక్షిణపుకాలువ 98వ మైలు దగ్గర మానేరునదినిదాటి, వరంగల్ పట్టణముమీదుగా ముందుకుసాగి 103 వ మైలుదగ్గర కృష్ణా-గోదావరి కనుమదాటుతున్నది. ఇది ఆతరువాత కృష్ణాలోయగుండా 80 మైళ్ళుముందుకుసాగి నల్లగొండపట్టణానికి ఎడమవైపుగానగల్ ఏరులో కలుస్తున్నది. ఈకాలువలవల్ల నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్, నల్లగొండ, వరంగల్లు జిల్లాలలో దాదాపు ఇరవైలక్షలఎకరాలభూమి సాగులభిస్తుంది. ఇంతేకాదు; ఇందువల్ల విద్యుచ్ఛక్తిని గూడా పుష్కలంగా ఉత్పత్తిచేయడానికి అవకాశంకలదు. మొత్తంమీద 1,44,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయగల పదికేంద్రాలుకూడా స్థాపించబడతాయి. దీనికంతకీ 80కోట్ల రూపాయలు ఖర్చుకాగలదని అంచనా వేయబడింది. గోదావరి ప్రాజెక్టును అనులుజరుపడానికి తొలిమెట్టుగా ఉత్తరపుకాలువ ప్రణాళికను ప్రభుత్వం 1949లో మంజూరుచేసింది-

కడెంప్రాజెక్టు

గోదావరి ఉత్తరపుకాలువ ప్రాజెక్టుప్రకారం కడెంనదికి అడ్డంగా 5,495 అడుగుల ఆనకట్టనిర్మించడానికి 48 మైళ్ళపొడవున ఎడమగట్టునుంచి ఒకకాలువను త్రవ్వడానికి ప్రణాళికలు సిద్ధంచేయబడ్డాయి. ఈఆనకట్ట ఆదిలాబాదుజిల్లాలో కడెంనది గోదావరితోకలిసేచోట కట్టబడుతుంది. ఈ ఆనకట్టనుమీపాన ఏడాదికి 40 అంగుళాలవర్షపాతంగల వేయిచదరపుమైళ్ళ అరగాని దీనికి కలదు.

ఆనకట్ట

దీనిఎత్తు నదిమట్టంనుంచి 94 అడుగులు. వరదనీటిని పంపిణీయడంకోసం పొడుగున తూములు కట్టబడగలవు. అందులో దాదాపు 1,50,000 క్యూసెక్కుల వరదనీటినిఏకకాలంలో వదలగల తొమ్మిది లిఫ్టుగేటులు (వీటిలో ఒకొక్కదానివెడల్పు 60 అడుగులు, ఎత్తు 15 అడుగులు). మొత్తం యీ రిజర్వాయరువల్ల ఎనిమిది చదరపుమైళ్ళ ప్రాంతంలో నీరు నిలుచేవయ్యేటడగలదు.

కాలువ

ఆనకట్టకు ఎడమచివర నిర్మింపబడే పెద్దతూమునుంచి యీ పెద్దకాలువ త్రవ్వబడగలదు- మొదటి అరమైలు దూరంవరకున్న పరిసరప్రాంతపు భూమిఅంతా వల్లపుసేల కావడంతో ఒకవైపున పెద్దఎత్తున వరదగట్టు కట్టవలసివుంది. రెండవవైపున ఒకచిన్న వెరుపు త్రవ్వవలసివుంది. ఆతరువాత చాలాభాగం యీ కాలువ అనేకమిట్టపల్లాలనుండా దట్టమైనఅడవులనుండా ప్రవహిస్తుంది. 48వ మైలుదాటినతరువాత ఇది హాజీపూర్ దగ్గర నున్న ప్రతిరిపొండలను దాటవలసివుంది. అక్కడ 37,00 అడుగుల పొడుగున ఒకసొరంగం త్రవ్వుతారు ఈసొరంగం దాటినతరువాత నుంచి క్యాలకవరేల తిరిగి ఈప్రాంతంనుండా ప్రవహిస్తుంది- అయితే ప్రస్తుతానికి యీ 48వ మైలు దాటినతరువాత కాలువ త్రవ్వడంవని నిలిపివేయబడుతుంది. మొదట్లో యీకాలువవెడల్పు 33 అడుగులు, లోతు పదిఅడుగులు వుండి రెండువేల క్యూసెక్కులనీటిని వదుల్తూవుంటుంది-

నిర్మాణం

హైదరాబాదు రాష్ట్ర పంచవర్ష ప్రణాళికలో చేర్చబడిన యీప్రాజెక్టు 1949లో మంజూరయింది. ఆ ఏడాది జూలైలో పనిప్రారంభమైంది- ఆనకట్టనిర్మాణం చకచకాసాగిపోతోంది- వరదకుపుమ్ము బిగించడం ఇతర చిన్నచిన్న పనులు -మినహా యీ పనులు ఎడతెరపకుండా జరుగుతాయి. ధనసమ్మతం, దరిద్రదశ సంభవించగలవు. ఆనారోగ్యం దుఃఖం సంప్రాప్తమవుతుంది. 25వరకుక్లేశం ఇనుమడించి యుంటుంది. 25నుంచి మనోధైర్యం. 20, 26 తేదీలు మంచివి. పుష్యమి-24 వరకు గోప్యవారితో స్నేహం. 25నుంచి నీచస్నేహం. 23 బంధుదర్శనం, విచిత్ర వస్తునందర్శనం. ఆశ్లేష-24 వరకు అకస్మాత్తుగా రాజసన్మానం. 25నుంచి భృత్యజన సన్మానం 24 ఇష్టమిత్రగోష్ఠి ఇతరులవలన శ్రమ.

సింహము:-

మఘ, పుబ్బ, ఉత్తర 1పాదము.

ఈవారం ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమౌతుంది, ధనలాభము, సుఖం, సంపద్యోగము అవిచ్ఛిన్నంగా ఉంటవి-ఆనారోగ్యంక్లేశములు, వ్యసనం, దుబారా వ్యయం, అశాంతికూడా ఉంటుంది. 20, 21, 22 తేదీలు మంచివి. మఘ-అవలంబించిన వృత్తి మూలకముగా ధనలాభం 20 ఇష్టమిత్రగోష్ఠి, కార్యసిద్ధి 24 బంధుదర్శనం శుభవార్తా ప్రసంగం ఇష్టమిత్రగోష్ఠి నష్టద్రవ్యలాభం పుష్ప-నూతన వ్యాపార ప్రయత్నం, 20 బంధుదర్శనం, రాజవార్తా ప్రసంగములు. 24 బంధుదర్శనం యత్నీకృత కార్యసాధ్యం 25 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసం, ఉత్తర- పూనుకొన్నపనులో పట్టుదలతో కార్యసాధనము. 21 ఇష్టమిత్రగోష్ఠి అన్యజనయోపేక్ష 25 బంధుదర్శనం సంచారం ఇష్టమిత్రగోష్ఠి- శ్వేతవస్తులాభం.

కన్య:-

ఉత్తర 2, 3, 4 పాదములు.

హస్త, చిత్త 1, 2 పా-

ఈవారం నష్టంతో ప్రారంభమై వ్యయంతో అంతమవుతుంది. వ్యాధి భయం, కలహోపద్రవములు ఉంటవి-ధననష్టంహాని కలుగకలవు. కాని, ఆభరణ ప్రాప్తియుండగలదు- 24 వరకు సుఖంగానే నడుస్తుంది-25 నుంచి క్లేశములు ప్రారంభమవుతవి- 22, 23, 24 తేదీలు మంచివి. హస్త-24వరకు తలచిన కార్యభంగం- 25నుంచి యత్నించిన కార్యసాధనం 21 బంధుదర్శనం రాజజన సల్లాపం- 25 బంధు దర్శనం, లాభకారులను మనుష్యులతో మాట్లాడుట, 25 ఇష్టమిత్రగోష్ఠి క్లేశములు, చిత్త-24వరకు ఆత్మబంధువిరోధం 25నుంచి ఇష్టబంధు మిత్రి సల్లాపం-22 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహం 26బంధుదర్శనం సల్లాపం ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సౌఖ్యం-

తులా.—

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారం అనారోగ్యంతో ప్రారంభమయి లాభంలో అంతమవుతుంది. కలహ ప్రమాదమున్నా శత్రువులే నశించిపోతారు. సౌఖ్యం ఎడతెరపకుండా ఉంటుంది సంతాన శ్రేయస్సు ఉండగలదు. కాని దరిద్రదశ వెళ్ళబోస్తారు. 24 వరకు శుభప్రదముగా ఉంటుంది. 25 నుంచి సుఖం ఇనుమడించుకుంటుంది. 24, 25, 26లు మంచి తేదీలు స్వాతి-యత్నించిన కార్యభంగం ఉత్సాహభంగం. 22 బంధుదర్శనము ఆశాభంగము. 23 బంధుదర్శనము ధనలాభము, విశాఖ- దేహపీడ అస్వస్థత 23 ఇష్టమిత్ర గోష్ఠి అప్రియవార్తా శ్రవణం.

వృశ్చికము:-

విశాఖ 4వ పాదము,
అనురాధ, జ్యేష్ఠ.

ఈవారం లాభంతో ప్రారంభమై ధనప్రాప్తితో అంతమవుతుంది. లాభము అవిచ్ఛిన్నంగా ఉంటుంది. శుభప్రదమైన కాలము. అయినా కలహము ద్విగుణీకృతమైనహాని. చిత్తచాంచల్యము శోకము ఉంటవి. 24 వరకు సుఖముగా నడుస్తుంది 25నుంచి శుభయోగం ఇనుమడించుకుంటుంది. 20,26 తేదీలు మంచివి. అనూరాధ- కొద్దిగా అప్రయత్న ధనలాభము. 23 బంధుదర్శనం, సాధుజన సందర్శనం. జ్యేష్ఠ-పుణ్యకార్యములు చేయుట వరకే వృత్తి. 24 ఇష్టమిత్ర గోష్ఠి, స్త్రీ వివాదం.

ధనుస్సు -

మూల, పూర్వాషాఢ,
ఉత్తరాషాఢ, 1 పాదము.

ఈవారం వ్యయంతో ప్రారంభమయి నష్టంతో అంతమవుతుంది- ధనలాభ మొకవంక ధనవ్యయ మొకవంక ఎడతెగకుండా ఉంటవి- ఆరోగ్యం మెలుగా ఉంటుంది- కపట తంత్రము, లోకులదృష్టిలో చులకనయగుట ఉంటవి- మానసిక భయాందోళనలు తప్పవు 24వరకు భాగ్యప్రదమైనకాలం, 25నుంచి సుఖంగా నడుస్తుంది. 22వ తేదీ మంచిది. మూల- నర్కారి ఉద్యోగ ప్రాప్తి- నర్కారి ఉద్యోగమునుండు కొద్దిగా మనస్తాపం- 20 ఇష్టమిత్రగోష్ఠి. ధనవ్యయం. 24 బంధుదర్శనం సంఘంలో గౌరవం. ఇష్టమిత్రగోష్ఠి చంచల మనస్సు-పూర్వాషాఢ చిత్రాంబర విధూషణప్రాప్తి, 20 బంధుదర్శనం అరణ్యవస్తుప్రాప్తి- 24 బంధుదర్శనం నీటికి సంబంధించిన వస్తులాభం 25 ఇష్టమిత్రగోష్ఠి. నక్షత్రధా శ్రవణం-ఉత్తరాషాఢ24వరకు రాజకీయగోష్ఠి-25నుంచి నర్కారిఉద్యోగమునందు ధనలాభం- 21 ఇష్టమిత్రగోష్ఠి సామాన కార్యాచరణం, 25 బంధుదర్శనం వర్తకజన స్నేహం ఇష్టమిత్రగోష్ఠి, మృదుమధుర పదార్థభక్షణం-

మకరం—

ఉత్తరాషాఢ, 2, 3. 4 పాదములు, శ్రవణం ధనిష్ఠ, 1, 2 పాదములు.

ఈవారం సుఖంతో ప్రారంభమై అనారోగ్యంతో అంతమవుతుంది. లాభము, సంపద్యోగం, సంతోషం ఎడతెగకుండా ఉంటవి, వైరం, శత్రుభయం హాని, దుఃఖం కలుగకలవు. 24వరకు ఆరోగ్యం బాగుంటుంది- 25నుంచి భాగ్యప్రదమైనకాలం- 22, 23 తేదీలు మంచివి. శ్రవణం-24 వరకు అకస్మాత్తుగా ధనవ్యయం 25 తర్వాత ప్రియలేఖాగమనం 21 బంధుదర్శనం సత్పురుషసమాగమం 25 బంధుదర్శనంక్రయవిక్రయ నిపుణత్వం 26 ఇష్టమిత్రగోష్ఠి. కళాలోలత్వం, ధనిష్ఠ-24వరకు స్త్రీ వివాదం- 25 తర్వాత మూతన స్త్రీదర్శనం. 22 ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్రధారణ- 23 బంధ

నేటిరాత్రి నేటిరాత్రి
4 వ మహత్తర వారం
'అతను యెవరు?'
(తెలుగు)
ప్యారడైజ్ --- సికింద్రాబాదు.
[Trupix] ఫ్రమియా రిలీజ్.

10 వ సంయుక్త వారం.
రాగిణి చిత్రాస్
'అర్ధాంగి' తెలుగు
సావిత్రి, నాగేశ్వరరావు, శాంతకుమారి, కుటుంబరావు.
సాగర్ రాజేశ్వర్
హాయిద్రాబాదు. సికింద్రాబాదు.
Dima, రాజశ్రీ రిలీజ్.

నేటిరాత్రి 5 వ వారం నేటిరాత్రి
అశోక్ కుమార్ ప్రొడక్షన్సువారి
"సమాజ్"
తారాగణం: అశోక్‌కుమార్, ఉషాకిరణ్, అనూప్‌కుమార్.
జమ్‌ఉద్ మనోహర్
హాయిద్రాబాదు, సికింద్రాబాదు.
నేడు 3 ఆటలు— 3-30, 6-30, 9-30 గం॥
Trupix.) మ్యూజికల్ ఫిల్మ్స్ రిలీజ్.



నేటిరాత్రి నేటిరాత్రి
రోహిణి వారి 'ప్రతిజ్ఞ'
తారాగణం— సావిత్రి, గిరిజ, మధుబాల, రాజనాల.
చిత్ర టాకీస్ సికింద్రాబాదు.
నేడు 3 ఆటలు :— 2-30, 6-15, 9-30 గం॥
పూర్ణ పిక్చర్స్ విడుదల.

కాంగ్రెస్ విజయోత్సవాలు

ఖమ్మంలో ఊరేగింపు, సభ

ఖమ్మం, మార్చి 18

ఆంధ్ర ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి హర్ష సూచకంగా ఖమ్మం నగరంలో రేపలుండి గ్రామస్తులు 105 జతల ఎడ్లతో కూర్చిన ఊరేగింపు జరిపారు. ఖమ్మం నగర, తాలూకా, కాంగ్రెస్ కమిటీలతరఫున ఏర్పాటైన యీ ఊరేగింపులో అందరు పాల్గొన్నారు. గానా మేళాలు, ఫ్యాక్టరీలు, వ్యాపార సంస్థలు మూసివేయబడ్డాయి. వీధులన్నీ అలంకరించబడ్డాయి.

సాయంత్రం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బి. సన్యాసిరాయణరావు అధ్యక్షతన గాంధీచౌక్‌లో బహిరంగ సభ జరిగింది. ఆంధ్రులు యీ ఎన్నికల్లో నరైక తీర్పునిచ్చారని వచ్చేజనరల్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కూడా ఇట్టి తీర్పునే ఇవ్వాలని శ్రీ సత్యనారాయణరావు ఉద్బోధించారు.

ఈసభలో వేములపల్లి భాస్కరరావు, కొలిపాక కిషన్‌రావు, కావా వెంకటకోటయ్య, కవటూరి కృష్ణమూర్తి, ఏలూరు పట్టణాది సంఘ కార్యదర్శి వెంకయ్యగార్లుకూడా ప్రసంగించారు. నవాబుపేట విద్యార్థులు జుర్రకథ చెప్పారు.

(ఎ.ఎన్.ఎస్.)

రామకృష్ణ మఠ వార్షికోత్సవం

హాయిద్రాబాద్, మార్చి 18

బేగంపేటలోని రామకృష్ణ మఠ వార్షికోత్సవం మార్చి 20వ తేదీనుండి యం 8 నుండి సాయంత్రం 7 గంటలవరకు జరుపబడగలదు. రాణీగంజ్ నుండి మఠంవరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేయబడినవి. 4-5నుండి ఉత్సవాలకు ఒకటిచొప్పున బస్సు నడుపగలదు.

(ఎ-ఎన్-ఎస్)

రాజకీయశ్రేయోస్సాధనకు యువజన సంఘాలు

శ్రేయోరాజ్యంగా రూపొందుతున్న భారతదేశంలో స్వచ్ఛందసేవకు విశేషప్రాధాన్యంకలదు. శ్రమదానం, సంపత్తిదానం, వయసూ యింతవరకు నిర్వహించబడిన పుణ్యకార్యాలన్నింటివలనా ప్రజలలో త్యాగదీక్ష పెంపొందడానికి అతివైనవాతావరణం యేర్పడింది. అయితే ఇనిఎంతగొప్ప పుణ్యకార్యాలైనప్పటికీ వీటికోసం ప్రజలు ప్రదర్శిస్తున్న త్యాగదీక్షను పుత్సాహాన్ని ఒక సంస్థగానంలోను సంఘటితం చేయకపోతే అదిఅంతా ఆరంభశూరత్వం క్రిందకు లెక్కకువస్తుంది. ఇలాంటి ఉత్తేజాలతో గడచిన రెండుసంవత్సరాలలో ప్రారంభించబడిన సంస్థలలోకల్లా అతిప్రధానమైనది భారత్ సేవక్ సమాజ్. యువజనులను, విద్యార్థులను దేశసేవక శిబిరాలుగా సమీకరించడానికి దేశవ్యాప్తంగా యీసంస్థదేస్తున్న కృషి జాతీయ పునర్నిర్మాణానికి స్వచ్ఛందసేవ ఎంతటి ప్రయోజనకారియో నిరూపిస్తున్నది. తత్కృషి నుగురించి పత్రికలలో ఆర్భాటంగా ప్రచారంజరగనప్పటికీ దీనిప్రాధాన్యాన్నిమాత్రం కించపరచడానికి వీలు లేదు.

భారత్ సేవక్ సమాజ్ ఇంతవరకూ వివిధప్రాంతాలలో నిర్వహించిన విద్యార్థి యువజన శిబిరాలవల్ల మన యువకులలో నిగూఢమై యున్న నిర్మాణశక్తికి ఒకస్ఫూర్తిదాయకత్వం చేకూరింది. వీటివల్ల బస్తీలవారికి పల్లెటూరి ప్రజలకుగల అంతరాలు కొలవరకూ నశించిపోయాయి. దేశాభివృద్ధి ప్రణాళికల అమలుకు నిర్మాణాత్మకంగా తోడ్పడగల కాకుండా యీశిబిరాలవల్ల మనయువతీయువకులలో సేవాసక్తత, కాయకష్టంపట్ల గౌరవం, పెంపొందాయి బస్తీలలో నివసించే యీ "పెల్లచొక్కాల పటాలం" అనబడిన యువతీయువకులందరు ఒక అడవిని చదునుచేయడానికో—లేక గోతులుపూడ్చడానికో లేక ఒకప్రదేశాన్ని పరిశుభ్రముచేయడానికో, గ్రామీణప్రజలలో కలసిమెలసి పూనుకోవడంవల్ల వారితో యెరుపురుకలేకుండా నందరించడంవల్ల, గ్రామీణప్రజల దృక్పథంలో ఎంతోమార్పువచ్చింది. ఈవిధంగా కళాశాలల అధ్యాపకులు వల్లెటూరివారితోకలసి ప్రాంతీయపారిశుద్ధ్యాన్ని పెంపొందించడానికో వసతి కేంద్రాలను స్థాపించడానికో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడానికో పూనుకున్నప్పుడు కాకుండా జాతీయ శ్రేయస్సాధనకృషిలో ముఖ్య భాగస్వాములమే అన్నచైతన్యం యీ పల్లెటూరిప్రజల ముఖములలో చెప్పకనే విరస్తూ వుండేది. క్రమంగా యీ గ్రామీణులందరికీ వందవర్షప్రణాళిక కార్యక్రమంపట్ల కొత్తఅభిరుచికల్పించబడింది. నిజంచెప్పాలంటే యీచైతన్యాన్ని పురస్కరించుకొనే తమునను న్యలేమిటో నలుగురితోకలసి వాటిని నష్టపోకుండా పరిష్కరించుకోవడమేలాగో గ్రామీణులకు బోధకంచేయడానికి వీలుగా స్థానికప్రణాళికల కార్యక్రమం ప్రారంభించబడింది.

ఈ శిబిరాలలోపనిచేసే ప్రతివాడ నుకరులకు ఆదర్శప్రాయంగా వుండాలి. వీరికి నిర్దిష్టమైన నిత్యకార్యక్రమం అప్పగించబడుతుంది. అంటే కనీసం నాలుగుగంటలదాక కాయకష్టంచేయాలి రెండుగంటలు గ్రామీణులలో సంబంధ బాంధవ్యాలను ఏర్పాటుచేసుకోవాలి. పైగా రెండు మూడు గంటలు చదువుకు వినియోగించాలి. విద్యార్థి శిబిరాలని యువజనశిబిరాలని బాలికాశిబిరాలని శాశ్వతశిబిరాలని రకరకాల శిబిరాలు నిర్వహించబడుతున్నప్పటికీ అవిసాధారణంగా ఒకే పద్ధతిలోవుంటాయి. వాటికార్యక్రమమంతా ఏదోవిధముగాన జాతీయనిర్మాణసాధన లక్ష్యంగా కొనసాగించబడుతూవుంటుంది. ముందుగానే ఒకకార్యక్రమాన్ని నిర్ణయించుకొని వంతుల ప్రకారం అందరూపూర్తిచేస్తారు. ఇందుకుకావలసిన డబ్బు దస్కంవరికకాలుఅన్నీ ముందుగానే సేకరించబడుతాయి. యింతవరకూ భారతసేవక్ సమాజ్ శిబిరాలకు తమస్వచ్ఛంద కృషిద్వారా సాధించిన ఫలితాలు గణనీయమైనవి. ఇంతవరకూ 90 శిబిరాలు నిర్వహించబడ్డాయి. సూటిఇరవైమైళ్ళదూరం కొత్తరోడ్డును నిర్మించారు. ఒకపాతరోడ్డు వంతెనను అయిదుగురు మనుషులు మరమ్మతుచేశారు పిల్లలకోసం మూడుపార్కులు రెండు ఆరుబయటి నాటకరంగాలు మూడుభవనాలు యీ స్వచ్ఛంద కృషిఫలితంగా నిర్మించబడ్డాయి 12 గ్రామాలలో డి-డి-టి చుండుకలపబడింది. ఏడు వయోజన విద్యాకేంద్రాలు ప్రారంభించబడ్డాయి, సూటియాభై ఎరువులగోతులు త్రవ్వబడ్డాయి. 15 మురుగు నీటిచెరువులు బాగుచేయబడ్డాయి రెండు కుంటినీటిబావులు బాగుచేయబడ్డాయి మూడు కొత్తగా త్రవ్వబడ్డాయి. ఇంతే కాదు ఏడుచేపిఘనకార్యాలు. బిహార్‌లో పెక్కుచోట్ల వరదబాధితులకు సహాయకేంద్రాలను నిర్వహించి బట్టలు, పాత్రలు, పాదరక్షలు, ఆహారపదార్థాలు తదుపరిగాంతీయ సంఘాలు వసూలుచేయగా పంచిపెట్టారు.

ఇక రోడ్లువెయ్యటంగాని, చూడ్కు మొదలైనకట్టడాలునిర్మించడంగాని జరిగితే బాలికవిషయంలో దరిమిలాను రగినజాగ్రత్తవహించివాటినిసంరక్షించడానికికూడా ఏర్పాట్లు చేయబడుతున్నాయి. గ్రామీణ కార్యకర్తలేకాకుండా జిల్లాబోర్డులు, పబ్లిక్‌వర్క్స్ శాఖ అధికారులుకూడా వీటినంరక్షణ భారం వహిస్తారు. ఈనిర్మాణాలవల్ల గ్రామజీవితానికి,ఆర్థికవ్యవస్థకు యీ విధంగా శాశ్వతమైన ప్రయోజనం సమకూరుతుంది.

ఈకార్యక్రమాలేకాకుండా బాలికా శిబిరాలుచేసే సహాయం కూడాఅపారం. సూటులను బాగుచేయడం, సామాజిక సంబంధమైనటువంటి సమావేశాలను, కీర్తనసభలను ఏర్పాటుచేయడం, వయోజనులైన స్త్రీలకు విద్యనేర్పడం, గ్రామ పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించడం, శిశుసహిత 'సంక్షేమోద్యమాలను కొనసాగించడం, యీబాలికా శిబిరాలు నిర్వహిస్తున్న కార్యక్రమాలలోముఖ్యమయినవి.

ఈకృషివల్ల కాకలుతీరిన కార్యకర్తలు, వ్యవస్థాపకుల పటాలం ఒకటి నడుకూడింది- ఇట్టివ్యవస్థాపకులక్యాంపులు రెండు ఇదివరకే ఏర్పాటుచేయబడ్డాయి- స్థిరమయిన ఒకొక్కయూదవ క్యాంపు ఢిల్లీనమీపంలో అనతికాలంలోనే నెలకొల్పబడుతుంది-

ఈ వివిధ విద్యార్థిశిబిరాలు సాగిస్తూన్న కృషివల్ల జాతియ పునర్నిర్మాణ కార్యక్రమాల్లో యువకులు స్వయంగా పాల్గొనడానికి అవకాశములు కలగడమేకాకుండా దేశంయొక్క అవసరాలుఏమిటి, దేశాన్ని అభివృద్ధికి తీసుకరావడానికి మార్గాలు ఏమిటిఅనే విషయాలను గురించి పరిజ్ఞానాన్నీ, హృదయవైశాల్యాన్నీ అలవరచుకోవడానికి కూడా నదవకాశం యువకులకు లభిస్తోంది. భారతసేవక్ సమాజ శిబిరాలను ఏర్పాటుచేయడంలో ఇంతకరకు కలిగిన అనుభవాన్ని బట్టిచూస్తే దేశంలో కార ధూర్వహత్వానికి అర్హులుకాకుండున్న బాలబాలికాజనం ఇంకాఎంతో అనంఖ్యాకంగావుండనీ జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలకు యీ అంగబలాన్ని సంఘర్షణంగా వినియోగ పరచుకునే మార్గాలు అన్వేషించవలసివుందని వ్యక్తమవుతున్నది- గ్రామీణులుకూడా యథాశక్తిగా యీకార్యకలాపాలలో తోడ్పడడానికి సమాయత్తపడుతున్నారు. కాని, వారికి యీ కృషిలోమార్గదర్శకులు, నాయకులు అవసరం. ఈ మార్గదర్శకత్వాన్ని, యీ నాయకత్వాన్ని భారతసేవక సమాజంవారు అందజేయడానికి పూనుకున్నారు.

మహిళాసామాజిక సంక్షేమకార్యక్రమాల వ్యవస్థాపకులుకూడా సామాజిక జీవితంలోనేమి, వ్యక్తిగతజీవితంలోనేమి గ్రామీణస్త్రీలు హితబోధకు, ఇతరుల మార్గదర్శకత్వానికి విధేయులై తమజీవితాలను చక్కదిద్దుకోడానికి వ్యగ్రతకన్పరుచుచున్నట్లు, ప్రత్యక్షఅనుభవంద్వారా గ్రహించుకొన్నారు. కాబట్టి, ఏ విధంగా చూచినా యీవిద్యార్థి యువజన శిబిరాలు జాతీయావసరాలను తీర్చడానికి మున్ముందు ఇంకా అధికంగా సహాయపడుతూ కొనవచ్చడానికి సందేహం లేదు.

పరిశ్రమలలో స్త్రీలు

(పూడ్చ పేజి తరువాయి)

ఉత్పత్తిదారుల ఏజంట్లచే వారికి సరకులు సరఫరా చేయబడును. మరువాడు తయారు చేయబడిన వస్తువులు సేకరించబడును. ఫ్యాక్టరీలలో పాకింగ్, లేబిల్స్, అంటించడం మున్నగు పనులకుకూడ స్త్రీలను నియమించి పేస్ రేట్లు యిస్తారు.

అభ్రకం (మైకా) ఫ్యాక్టరీలలో కూడ అనేకమంది స్త్రీలు పనిచేస్తున్నారు. కొన్ని పట్టణాల్లో చాలయిండ్లు మైకా గృహాలు. అక్కడ స్త్రీపురుషులు చాల విచారణీయమైన పరిస్థితుల్లో పనిచేస్తారు. లైట్లు సరిపాయం, కెంటిలేషన్ సరిగా ఉండేవు. మైకాను తరగతులుగా విభాగించి, కోసి, ముక్కలు చేయడం తేలికైన పనికాదు. పరండాలలో అధిక జనసాంద్రత ఉంటుంది. తల్లులు పనిచేస్తుండగనే నిరంతరం తమ పిల్లల విషయమై శ్రద్ధచూపవలసి వస్తుంది. మైకా, కార్మికుల సంఖ్య ఫ్యాక్టరీ కార్మికులకంటే కెట్టింపు వుంటుందని అంచనా వేయబడింది. కోదర్శనస్థలు ఒక ఫ్యాక్టరీ 2 నుండి 8 మైళ్ళ దూరంనుండి వచ్చే 1000 మంది కుటీర పనివారలకు మైకాను పంపకం చేస్తుంది. పని ఫ్యాక్టరీలలోకంటె కుటీరాల్లో ఎక్కువ అనుకూల పరిస్థితుల్లో సాగుతుంది. ఫ్యాక్టరీల్లో అయితే పనిగంటలు పరిమితంగా ఉండటంవలన, గానివచ్చే సౌకర్యాలు తక్కువగా ఉండటంవలన తొందరగా అలసట వస్తుంది" ("ఇండియన్ వర్కింగ్ క్లాస్" రాధాకమల్ ముఖర్జీ పే. 101)

పెల్లాక్ పరిశ్రమల్లోని కార్మికుల్లో 30 శాతం స్త్రీలు, వారు పిలుచుట, విసరుట, జల్లించుట మున్నగు పనులు చేస్తారు. వారి పిల్లలు వారికి సహకరిస్తారు. మైకాపలె పెల్లాక్ కుటీర పరిశ్రమ ముఖ్యమైనది. కొన్ని గృహాలు దీనిని కుటుంబ పరిశ్రమగా స్వీకరిస్తాయి. స్టల్ దిల్లో పని చాల అలసటను కల్గిస్తుంది. వాషింగ్‌పిట్లు, రిజర్వాయిర్లు, డ్రెయిన్లనుండి వచ్చే వాసన భరించలానిదిగా వుంటుంది. చాల పరిశ్రమలవద్ద నిల్వఉండే నీరు సరిగా ఉండగా ఆరోగ్య పరిసరాలను ఏర్పరచును. లక్క కొన్ని ఉష్ణదేశ చెట్లపై పరాన్న భుక్కిగా పెరిగే పురుగు నుండి వచ్చే విస్పష్ట పదార్థము. దీనిని స్టిక్ లేక సీడ్ లేక బటన్ లాక్ పలె తడ్డిచేసి మార్కెటుకు పంపిస్తారు. ఇది మధ్యప్రదేశ్, బీహారులలో ఎక్కువగా వుంది.

బియ్యపు మిల్లులు బెంగాలు, బీహారు, మద్రాసు, ఆంధ్రలో ఎక్కువగా నున్నవి. స్త్రీలు ఎక్కువగా పొట్టులీయడం పని మున్నగు వాటిలో ఉంటారు. పని గంటలు దీర్ఘంగా ఉంటాయి. స్త్రీలు బట్టలు లేకుండగనే మండు టెండలో నడుస్తూ వీధులలో ధాన్యాన్ని కాళ్ళతోనో పరికరాలతోనో పరుస్తారు. బియ్యపు మిల్లులలోని మొత్తం కార్మికులలో స్త్రీలు 33.8 శాతం ఉన్నారు. పశ్చిమ బెంగాల్‌లోవారు ఎక్కువగా చాబల్‌మజ్దూర్లుగను, హుల్లర్‌మజ్దూర్లుగను పనిచేస్తున్నారు. అంటే చాబల్ మజ్దూర్లు ఉడకబెట్టబడిన వడ్లను పొడిచేయగా, హుల్లర్‌మజ్దూర్ల మిషన్లలో వాటిని పోలిపచ్చే బియ్యాన్ని గోదాములకు తీసుకొనిపోతారు మద్రాసులో స్త్రీలు ఒకచోటనుండి మరోచోటకు బియ్యం, పొట్టు తీసుకొని పోవడానికై నియమించబడుతారు. వారు వడ్లనుండి రాల్చుచున్నను వాటిని చేరుచేసి ఊడ్చే పనికూడ చేస్తారు. స్త్రీలు బాగాతాగి వుండి చాకిరీటుకు లభించడంవలన పురుషులకంటె వారికేయిందు ప్రాధాన్యం యివ్వబడుతుంది.

స్త్రీలు పున్న, సిల్కుపరిశ్రమలలో కూడ నియమించబడుతారు. అందు మొదటి వాటిలో పేస్ మరియు టైం రేటు పనివారలు వృత్తి 30 70 గా వుంటుంది. కార్మికులలో స్త్రీలు 6.4 శాతి ఉంటారు. చాలఉన్ని మిల్లులు ఒకగంట విశ్రాంతి గడువుతో 8 గంటలు గల రెండు షిఫ్టులలో పనిచేస్తాయి. బెంగుళూరు మిల్లులుమామూలు సంక్షేమ సదుపాయాలతో బాటు, పిల్లల సంక్షేమ మరియు ప్రసూతి కేంద్రాన్ని కార్మికుల కాలనీలో 4 బెడ్లతో ఏర్పాటు చేసింది. బొంబాయినగరంలోని ఒకశాఖ పాస్టుమైం తేడీదాక్టరును పెట్టినది. పెద్ద శాఖలు మాత్రమే పిల్లల సంరక్షణకు ప్రాధాన్యత నిర్వహించును. సిల్కుపరిశ్రమలో మొత్తం కార్మికులలో స్త్రీలు 12.3 శాతి ఉంటారు. స్త్రీలు సిల్కు మరియు ఉన్ని మిల్లులలో ఉత్తరదేశంకంటె దక్షిణదేశంలోనే ఎక్కువగా పనిచేస్తారు. అంటే వారు పనిచేస్తూ కాలమంతా మమతపెట్టడం, సీరు-లైండింగ్ పనులలో ఉంటారు.

రసాయనిక పరిశ్రమలు భారతదేశమంతటా వ్యాపించి ఉన్నవి. స్త్రీలు, సామాన్యంగా తేలికైన పనిలో-పాకింగ్, సీసాలపరిశుభ్రత, ఊడ్చుట, మిషన్లలో సరకులు చేయుట మున్నగు వాటిలో నియమించబడుతారు కాకామికల్స్ లిమిటెడ్, బెంగాల్ కెమికల్ మరియు ఫార్మసిటికల్ వర్క్స్ లిమిటెడ్‌లలో కంట్రాక్టు కార్మికులు నియమించబడుతారు. వారు ముడిసరకులు, తయారీవస్తువులరవాణామున్నగు సామాన్యపనులలో నిమగ్నమయివుంటారు. కార్మికులకు వైద్య సదుపాయాలు సక్రమంగానే వున్నవి.

సిమెంటు ఫ్యాక్టరీలు 1904 నుండి ఉన్నవి. మొదటి ఫ్యాక్టరీ మద్రాసులో నెలకొల్పబడింది ఇప్పటికి చేరినసమాచారం ప్రకారం 22 ఫ్యాక్టరీలున్నవి, క్రెచ్‌లు కూడవున్నవి. అందు కొన్నిటచక్కని ఏర్పాట్లున్నవి. క్రమపరచబడిన ఫ్యాక్టరీలలోని పరిస్థితులు పేనుపైనవివరించినట్లుగానేఉన్నవి. స్త్రీలుపాలేసే అనేకఫ్యాక్టరీలు, పరిశ్రమలను గురించి వివరించడం సాధ్యంకాదు. కాని స్త్రీల పేతనాలనుగురించి తెలియజేయ దాగిన భారతప్రభుత్వ కార్మిక బ్యూరో ప్రచురించిన "భారతదేశంలోని స్త్రీల ఆర్థిక, సాంఘిక ప్రతిపత్తి" అనేపుస్తకంనుండి వివరాలు సేకరించాను.

అన్నిపరిశ్రమలకూ నేను పేతనాలను వివరించలేదు.

నేటిరాత్రి నేటిరాత్రి
7 వ సంయుక్త వారం
ఒక సామాన్య స్థితినుండి జీవితములో సర్వదిగ్దర్శక దృశ్యమును చూపిన చిత్రం
సైగల్ ఆర్ట్ ప్రొడక్షన్స్
"రైల్వే ప్లాట్‌ఫారమ్"
తారలు:— నళినీజయవంత్, శీలరమణి, జానివాల్కర్,
ప్యాలెస్ — హైద్రాబాద్.
నేడు 3 ఆటలు - 3-30; 6-30, 9-30 గం॥
(Trupix) ప్రకాశ్ పిక్చర్స్ ద్వారా కడుదల.


ఉషా
1955
కుటుంబ టైలర్ అండ్ ఇండస్ట్రియల్ మోడల్స్
ఇప్పుడు అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.
మెసర్స్ ది జైఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్
కలకత్తా.
హైద్రాబాదు రాష్ట్రమునకు సోల్ ఏజంట్లు:-
నథూలాల్జీ
కింగ్స్‌వే, సికింద్రాబాదు. ఫోన్: 7415.
గన్‌ఫౌండ్రి, హైద్రాబాదు. ఫోన్: 5118.
కె. వీరమల్లు వరంగల్ అండ్ కరీంనగర్
ఎస్. యస్. సుశ్రీత, సుల్తాన్ బజార్
వాడోని బ్రదర్స్, రాయచూర్, కొత్తకోట్, అండ్ గద్వాల్.
సర్దార్ దిలీప్‌సింగ్ జాల్మా అండ్ బెరంగాబాద్
వి. ఆర్. మన్నికర్, నిజామాబాదు.
రూప్‌చంద్ తారాలాల్, కామారెడ్డి.
కె. గంగారామ్, ఆర్మూర్.
దేవతైలరింగ్‌ఫరమ్, నైలు.
ఎ. పాషా బాజిహుసేన్, జహీరాబాద్.
కనకా బుచ్చయ్య, మహబూబ్‌నగర్.
మునిగల్ లక్ష్మయ్య, సూర్యాపేట్.
ఎం. వి. శాస్త్రి, ఉద్గిర్ అండ్ బిదర్.
చాదిస్టోర్స్, ధీడ్.
ఫాస్సి సన్స్, లాతూర్.
బి. గణేశ్‌లాల్ నానేడ్, హింగోలి, పర్లి.
ఎస్. కె. వజీర్, ఆదిలాబాద్.
భీమ్‌రావు, నారాయణరావు పోలూపూర్.
శ్రీ కృష్ణ బ్రదర్స్, నాగర్‌కర్నూల్.
గోవిందలాల్ నందకిషోర్ నారాయణపేట్.
బి. బాలకృష్ణయ్య, వనపర్తి.
బి. రాజులింగమ్, నడికుడి.
లడేవు గురునాథ్‌కిట్టూరి, యిరుగు.
(AA)

ALL INDIA HANDLOOM BOARD

చేనేత వస్త్రాలను కొనండి

చేనేత వస్త్రములు మనజాతికి చిత్ర విచిత్రమగు వస్త్రములను ప్రసాదించుటయే గాక, వేలకొలది కార్మికులకు పని (ఉద్యోగము) కల్పించి వారి ఆర్థిక స్థితిని అభివృద్ధి పరచుచున్నది

భారతీయ చేనేత పనివారు చిత్ర నేతకూ, వంశపారంపర్య కళా కౌశలానికి, నానా నమూనాల సృష్టి నైపుణ్యానికి, పేరెన్నికగన్నవారు భారతీయ చేమగ్గపు వస్త్రాల నాణ్యం, నయము, మన్నికా, నాటినుండి నేటి వరకూ, లోక విఖ్యాతమై యున్నవి.

* మన్నిక గలవి.
* అలంకరణకు తగినవి.
* విశిష్టత గలవి.

చేనేత వస్త్రాలు ఎల్లప్పుడూ కొంటానని వాగ్దానము చేస్తూ చేనేత సప్తాహము నిర్వహించండి.

"మన అందరి సహకారము కావలసిన ఈ ముఖ్యమైన పరిశ్రమకు, ఈ వారము ప్రజల దృష్టిని ఆకర్షించవలెను"

జవహర్ లాల్ నెహ్రూ.

అఖిల భారత

చేనేత సప్తాహము.

1955 సం॥ మార్చి 20 నుండి 26 వరకు

ఆల్ ఇండియా హాండ్‌లూమ్ బోర్డు సెంట్రల్ మార్కెటింగ్ ఆర్గనైజేషన్ 1/155 హాంటారోడ్డు మద్రాసు. 2.

A C. 682.

స్థానికవార్తలు

డెమాక్రటిక్ పీపుల్స్‌పార్టీ కార్యవర్గ సమావేశం నేటి సాయంత్రము 5 గంటలకు హయిదర్ గూడలోని ఎం ఎల్ ఏ క్లబ్‌లో జరుగును ఈ సమావేశం సమీక్షా నియమావళిని ఆమోదించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తుంది,

వర్కింగ్ గార్డెన్సులోహాయిదరాబాద్ కొనసాగుతున్న భవనాలకు అరమైలు దూరంలో ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా బహిరంగ సభలు జరపరాదని, షరతులు తీయరాదని పోలీసు కమీషనర్ శ్రీరంగస్వామి అయ్యంగార్ నిషేధాజ్ఞలు జారీచేశారు.

ప్రఖ్యాత మోనోయాక్టర్ డా॥ చంద్రశేఖరన్ మార్చి 22వ తేదీ సాయంత్రం 6-15 గంటలకు హిమాయత్‌నగర్‌లోని సెంట్రల్ ట్యుటోరియల్ కళాశాల వద్ద ప్రదర్శనము యిస్తారు.

కర్షక కాంగ్రెస్ సభలు

మహబూబ్‌నగరం, మార్చి 17

మార్చి 20తేదీ ఉదయము 10గంటలకు కొల్లుకొండలోను సాయంకాలం 4 గంటలకు మూసాపేటలోను కర్షక కాంగ్రెసు సభలు జరుగును. ఈ సభలకు ఆహార వ్యవసాయశాఖమంత్రి డా॥ యం చెన్నారెడ్డిగారు, శ్రీచంద్రశేఖర్ పాటిల్ ఎమ్.ఎల్.ఏ గుల్బర్గా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు విచ్చేయుచున్నారు

నేపాల్ రాజుకు శ్రద్ధాంజలి

జనగాము, మార్చి 17

మార్చి 15వ తేదీన టౌన్ మున్సిపాలిటీ సమావేశం ఉపాధ్యక్షులు శ్రీ పెద్ది నారాయణగారి అధ్యక్షతలో జరిగినది. నేపాల్ రాజు త్రిభువన్ మరణవార్తను సభ్యులు శ్రీయస్. యతిరాజరావుగారు తెల్పుచు వారిఆత్మకుశాంతి కలుగుటకై భగవంతుని ప్రార్థించుచు ఒక సంతాప తీర్మానము ప్రవేశపెట్టిరి. సభ్యులందరు రెండు నిమిషములు నిశ్శబ్దముగా నిలబడిఆమోదించిరి తర్వాత మున్సిపల్ సమావేశము వాయిదా వేయబడెను

అఖిల భారత చేనేత సప్తాహంలో

చేనేత వస్త్రము కొనేవారికి మంచి అవకాశం

1955 మార్చి 20 మొదలు 26 తేదీవరకు

చేనేత వస్త్రముకొనండి. లక్షలాది పనివారలకు పనికల్పించండి.

ఒక బహుమతి కూడా గెలువండి.

1. అదృష్టవంతుడైన కొనుగోలుదారునికి బహుమతి రూ.100లు
2. ఈ సప్తాహంలో దిల్లర అమ్మకంలో ప్రభుత్వశేషిలో నిల్చిన చేనేత సహకార సంఘానికి మొదటిబహుమతి రూ. 100.
3. ఈ సప్తాహంలో అందరికంటె యెక్కువ చేనేత వస్త్రముకొన్నవారికి ప్రోత్సాహబహుమతి రూ 50 లు.

వాణిజ్య పరిశ్రమలశాఖ డైరెక్టరుచే జారీచేయబడినది.

నేటి రాత్రి నేటి రాత్రి

మ్యూజికల్ పిక్చర్స్

'యాస్‌మిన్'

తారలు. వైజయంతిమాల, సురేష్, జయంత్, మారుతి.

అశోక్ అండ్ కమల్

హయిద్రాబాదు. హయిదరాబాదు.

CIMA రాజశ్రీ రిలీజ్.

బ్రహ్మాండమైన

ఉగాది

ఆకర్షణ.

24-3-1955

తేది నుండి.

సాగర్

హైద్రాబాదు

మరియు

ప్యారమౌంట్

సికింద్రాబాదు.



విజయ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ సికింద్రాబాదు.

స్వీకారము

సంధ్య [సాయం కళాశాల పత్రిక]

సాయంకళాశాల విద్యార్థులు యీ యేడాది తీసిన సంధ్య సాయంపత్రిక మాకు చేరింది. శీర్షికలు పెంకటాచారి శివాజీ, ఆడసా రామకృష్ణరావు, దివాకర వెంకటావధాని, గడిక పాటి లక్ష్మీకాంతయ్యగార్ల వ్యాసాలతో పాటు వివిధజీవన రంగాల్లో పరులు క్రమించి సాయంకళాశాలల్లో విద్యార్జన కావిస్తున్న విద్యార్థులకు విద్యార్థుల్లోని రచనవ్యాసంగాన్ని తెలిపే అనేక రచనలుకూడా పొందపరుచబడి యీసంచిక పెక్కుకాలంనించికలలేని సర్వాంగ సుందరంగాతేలుడింది ముఖచిత్రంలో ఆరాధనాభావంతోపాటు లాలిత్యంకూడా సంతరించుకొనియుంటే మరింత ఆకర్షకంగా ఉండేది.

'కిన్నెర'సంక్రాంతి సంచిక:

శ్రీ వంకిరి మల్లికార్జున రావుగారి సంపాదకత్వాన హైదరాబాదునుండి వెల్వడే కిన్నెర మాసపత్రిక సంక్రాంతి విశేషసంచిక మాకార్యాలయానికి చేరింది. ఆరేళ్ళుగా నిరాడంబరంగా 'కిన్నెర'పత్రిక సారస్వత రంగంలో అభినందనీయమైన కృషిచేస్తున్నది. ఈసంక్రాంతి సంచికలోని వ్యాసములన్నియు ఉత్తమసాహిత్యపు విలువకలవియై పాఠకులకు విజ్ఞానదాయకములుగానున్నవి. ముఖ్యంగా ఇట్టి ఉత్తమస్థాయిలోనే కిన్నెర సారస్వత సేవచేయగలదని యీ యేడవజన్మదినోత్సవ సందర్భంగా ఆశిస్తున్నాము.

శ్రీమన్మన్మథనామ సంవత్సర పంచాంగము.

శ్రీమాన్ మరింగంటి మణవాళాచార్యులవారిచే గణింపబడిన మన్మథనామ సంవత్సర పంచాంగము సిద్ధాంతిగారిచే స్వయముగా మాకార్యాలయమునకు చేర్చబడినది. వరంగల్ ప్రెస్సులో ముద్రింపబడినది. 47 పేజీలు వెలరేసు.

ఈసంవత్సరము గణకౌందసిద్ధాంతరీత్యా గణింపబడి భారతీయుల శ్రౌత, స్మార్తాది సనాతనాచారములకు మార్గదర్శకమై యలరారుచున్నది.

రేడియో

హైద్రాబాద్

సోమవారం, మార్చి 21

411.0మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6-50 *సుప్రభాత్ (రికా), 6 55 కార్యక్రమసమీక్ష, 7-00 తె.వా 7-15 ఎమ్- నటేశన్, 7-45 భజన్, 8-00 ఆం వా, 8-15 హిం.వా, 8-30 ఎస్-ఎ- మహమ్మద్‌కర్ ఖయాల్, 8-45 జమీల్‌లతీఫ్ సితార్, 9-00 *ప్రసార సమాప్తి-

మ॥ 12-30 *ఫుజల్, 12-50 మ-వా, 1-00 ఆర్కెస్ట్రా సంగీతం (రికా) 1-10 గేయ సీతాంజనం (రికా) 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 *గీతాంజలి కంఠం నరసయ్య, 5 45 టి. రామానుజఅయ్యంగార్ (రికా), 6-00 సాహిత్య కార్యక్రమము పురాతన చట్టము. స్మృతిచంద్రిక ప్రసంగము బి-బి- సుబ్బారాయుడు, కీలుబొమ్మలు కథ భమిడిపల్లి లక్ష్మీ నరసింహశాస్త్రి, 6-30 భక్తిగీతాలు (రికా) 6-40 స్థానిక ప్రకటనలు. 6-45 గ్రామసీమ జానపదగీతాలు. కంఠం నరసయ్య, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ మాపూళ్ళో నాటిక రచన కె-ఎల్- నరసింహారావు 7-15 క-వా 8 00 ఇతోధిక పరికరములు సాంఘిక ఆర్థికన్యాయము ప్రసంగము (ఉర్దూ) డా॥ జాఫర్ హసన్, 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-20 ఎస్ ఎ. మహమ్మద్‌కర్ ఖయాల్, 8-35 జమీల్ లతీఫ్. సితార్, 8-50 గీత్, 9-00 ఆం వా, 9-15 ఉ వా 9 30 లలిత గీతాలు (రికా), 9-50 జమీల్ లతీఫ్ సితార్, 10-00 ఎస్ ఎ మహమ్మద్‌కర్ ఖయాల్, 10-30 *ప్రసార సమాప్తి-

మంగళవారం మార్చి 22.

ఉ6-50సుప్రభాత్ (రి 6-55 కార్యక్రమసమీక్ష 7 00 తె వా 7-15 కాంత 7-45 సూర్జహాన్ బేగమ్, గీత్ 8-00 ఆంగ్ల వా, 8-15 హిం. వా. 8-30 కమలాబాయి పోత్‌దార్ గీత్ 8-45 సూర్జహాన్ బేగమ్. ఫుజల్ 9 00 *ప్రసార సమాప్తి.

మ॥ 12-30 *రామ్‌నామ్(రి)12-50 మ.వా. 1 00దేశభక్తి గీతాలు(రి)1-10 గీతాంబుధి(రి) 1-50తె.వా. 2-00*ప్రసార సమాప్తి.

5-30*కమలాబాయి పోత్‌దార్. ఖయాల్ 5-45 సూర్జహాన్ బేగమ్ గీత్ ఫుజల్ 6-00మరాఠీలో కార్యక్రమము 6-30 సరళ సంగీత్ (ఎ రి)6-40 స్థానిక ప్రకటనలు 6-45గ్రామసీమ, జాన పద గీతాలు డి.సుశీల 7-00తె.వా. 7-15 గ్రామసీమ, హైదరాబాద్‌లో ఆముదపువంటు ప్రసంగము ప్రబంధ పఠనము 7-45 క.వా. 8 00 ప్రజాశిక్షణద్వారా విద్య ప్రజా సహకారము. ప్రసంగము పి. వెంకటేశ్వరరావు 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8 20గీతావళి డి.సుశీల 8-30 వి. వి. వరదరాజన్ 8-00 ఆంగ్ల వా. 9-15 ఉ. వా. 9-30 సంబరోం కేషేర్ మనోదకార్య క్రమం (హిందీ)కె ఆర్. భట్నాగర్ 10-00 కమలాబాయి పోత్‌దార్. ఖయాల్ 10-15సూర్జహాన్ బేగమ్ ఫుజల్. గీత్ 10-30 *ప్రసార సమాప్తి.

రిక్షాలపై అసభ్య చిత్రాలు

మున్సిపల్ కార్పొరేషన్ నిషేధం

హైదరాబాద్, మార్చి 19

సైకిల్ రిక్షాల వెనుక అసభ్యమైన బొమ్మను చిత్రించడాన్ని హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిషేధించింది. ఇటువంటి అసభ్యచిత్రాలను కలిగి ఉన్న రిక్షాలను నడిపే రిక్షావాలాలపై చట్టబద్ధమైన చర్యలను తీసుకోడానికి పోలీసు శాఖకూడా ఆలోచిస్తున్నది. (ఎ ఎన్ ఎన్)

ఉపాధ్యాయుల యిబ్బందులు

నిజామాబాద్, మార్చి 19

ఉపాధ్యాయ సంఘ కార్యవర్గము యిటీవల యిక్కడ సమావేశమై ఉపాధ్యాయులయిబ్బందుల్ని గురించి విద్యాశాఖకు నివేదించే మెమోరాండమును తయారుచేశారు.

నాగపూరులో అగ్నిప్రమాదం

నాగపూర్, మార్చి 18

నేటి మధ్యాహ్నం రంజిత్ గిన్నింగ్ ఫ్యాక్టరీవద్ద అగ్నిప్రమాదం జరిగి రు. 10 లక్షలనష్టం సంభవించినది. అరగంటలో మంటలు అదుపులో పెట్టబడినవి.

నిలిచి కాలుటకు అనువేడి నిచ్చుటకును

COALSITE

smokeless fuel

భవనములకు ధనలకు

CENTRAL LABORATORIES FOR SCIENTIFIC & INDUSTRIAL RESEARCH

నోటీసు

ఇంతకు పూర్వం ప్రకటించబడినట్లుగా హయిద్రాబాదు పబ్లిక్ స్కూలులో కొత్త ప్రైమరీ సెక్షన్ యొక్క 1, 2, 3 తరగతులు 1955 జూన్15 తేదీ నుంచి ప్రారంభం కానున్నవి. ఇందులో బోర్డర్లకు 25 ఖాళీలు, డే స్కాలర్లకు 25 ఖాళీలు ఉన్నవి. స్కూలు పనిచేయు దినములలో లంచి, టీ ఏర్పాట్లతో నెలా బోర్డర్లనుంచి ఏడాదికి రూ. 900 లు డే స్కాలర్లనుంచి ఏడాదికి రూ. 450 లు, ఫీజు తీసుకొనబడుతుంది.

పై తరగతులలో ప్రవేశముకొరకై రిజిస్ట్రేషనుఫారములు 1955మార్చి 31తేదీలోపుగా చేరవలెను.

5 మరియు 8 సంవత్సరముల వయస్సు లోపునఉన్న తమబాలురను పంపగోరు తల్లిదండ్రులు పై తేదీలోపుగా వారి పేర్లను రిజిస్టరు చేయించుకోవలెను.

రిజిస్ట్రేషన్ ఫారములను స్కూలు పనిచేయు దినములలో ప్రిన్సిపాలు కార్యాలయము నుంచి ఉదయం 9 గంటలు మొదలు మధ్యాహ్నం 1గంట వరకు పొందవచ్చును

(సం.) రాయ్ శివరాజ్ బహద్దుర్, ప్రిన్సిపాల్.

హయిద్రాబాద్ పబ్లిక్‌స్కూలు, సికింద్రాబాద్-దక్కన్.

త్వరలో రానున్నది.

'చిరాగెచిన్'

తా॥ సుమిత్ర, మహిబాల్, విజయలక్ష్మి.

రాయల్ మినర్వా క్రిష్ణా

హైద్రాబాదు. సికింద్రాబాదు. హైద్రాబాదు.

ఫిలిమ్ షో

పరిహాసము, సంగీతము, డ్రామా గల చిత్రం.

అత్యద్భుతమైన నృత్యములతోను వినోదములతో నిండిన గాథ.

ప్రతిభా ప్రొడక్షన్స్ వారి

'రేచుక్క'

(తెలుగు)

తారాగణము - యస్. టి. రామారావు, అంజలీదేవి, ముక్కామల, నదాసివరావు, పేకేటిజోగారావు.

దర్శకత్వం పి. పుల్లయ్య.

రాబోవుమార్పు - ప్యారడైజ్ కమల్

సికింద్రాబాదు. హైద్రాబాదు.

(Trupix) చక్రియా విడుదల.

మార్చి 25 శుక్రవారము నుండి.

ఉగాది ఆకర్షణ.

వైజయంతిమాల, పదీప్‌కుమార్ నటించిన

ఫిల్మిస్థాన్ వారి అద్భుతమైన సంగీత చిత్రము.

'నాగిన్'

[గేవాకలర్‌లో నృత్యములు]

తారాగణం జీవన్, ముబారక్, క్రిష్ణకుమారి, బి. యస్. జోహర్.

దిల్‌షాద్ దీపక్ మహల్

హయిద్రాబాదు. హయిద్రాబాదు.

అడ్వాన్సుబుకింగ్. అన్ని తరగతుల టికెట్లు గం॥ 11 నుండి 1 గం॥ వరకు దొరుకును

ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్సు [ఇండియా] లిమిటెడ్ బెంగుళూరు.

EDITED PRINTED AND PUBLISHED BY N. NAROTHAM REDDY M.A., FOR THE GOLKONDA PUBLICATIONS 12, AT GOLKONDA PRESS, SIKANDARABAD.